


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :157 గురువారం , సెప్టెంబర్ 25, 2025, పేజీలు -20 వెల :5/-




# ఆర్టీసీలో ఎఐ వినియోగం

- మరింత వేగంగా సేవలకు నిర్ణయం
- ఎఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
- ఆర్టీసీ యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్‌టిసి మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు- సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా ఎఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా తెలంగాణ ఆర్‌టిసి నిలిచింది. ఎఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పి అనే సంస్థ ఆర్‌టిసికి తోడ్పాటు- అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన - మిగతా2లో

## ఇందిరమ్మ లబ్ధిదారులకు నిధులు

రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. 2లో




## గ్రూప్-1 విజేతలకు ఊరట

- పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే
- సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
- అక్టోబర్ 16కు విచారణ వాయిదా

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది. - మిగతా2లో



## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

- రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి.మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న - మిగతా2లో

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిసిసి ప్రారభం


హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు- చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు.ఐటీ-, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, - మిగతా2లో

## బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. - మిగతా2లో

## కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు 2లో



## కరీంనగర్ డాక్టర్ దంపతులను పార్టీకి ఆహ్వానించిన కెటిఆర్





## తెలుగుతల్లి ఫ్లైఓవర్‌కు.. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్‌గా నామకరణం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) లోయర్ ట్యాంక్ బండ్ నుండి సెక్రటేరియట్ వరకు కనెక్ట్ చేసే ఫ్లైఓవర్ కు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం - కార్పొరేషన్‌కు సిఫార్సు చేయాలని జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం ఆమోదించింది.2లో

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. - మిగతా12లో



## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు - మిగతా2లో

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

- మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం
- సుప్రీం కోర్టు స్పష్టీకరణ



(తెలంగాణపత్రిక ప్రతినిధి) అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది.తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? - మిగతా2లో

## బిజెపి క్రమంగా బలపడుతోంది




- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

(తెలంగాణపత్రిక ప్రతినిధి) తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు.రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. - మిగతా12లో



## ఎరువుల సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే..

(తెలంగాణపత్రిక ప్రతినిధి) రాష్ట్రంలో ఎరువుల సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించే యోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం, ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా, శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో బ్యూటీషియన్, టైలరింగ్, జ్యూట్ బ్యాగ్, ఆటో డ్రైవింగ్‌లో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం, పోషణ మాస ఉత్సవం, బతుకమ్మ ఉత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎంఎల్‌ఎ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో శిథిలావస్థకు చేరిన మహిళా ప్రాంగణాలు ప్రస్తుతం మహిళలకు స్వయం - మిగతా12లో

## లద్ధాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

- ఉద్రిక్తంగా మారిన ఆందోళన
- పోలీస్ కాల్పుల్లో నలుగురు మృతి

(తెలంగాణపత్రికప్రతినిధి) లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని, గాయపడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని ఆందోళనకారులు ఆరోపించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతోపాటు- ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేహ్ నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి - మిగతా12లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## ఆర్టీసీలో ఎఐ వినియోగం

**-మొదటిపేజీ తరువాయి:** సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఎఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు– చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీ–ంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఎఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స ఈక్విటీ– పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఎఐ ప్రాజెక్టులో భాగంగా మొదట 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఎఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఎఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ఎ÷–లాన్ చేస్తోంది. రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఎఐ మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు– చేయనుంది. ఆర్‌టిసిలో ఎఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇటీ–వల రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనార్, ఆర్‌టిసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు– సంస్థను ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయడం కోసం 2021 నుంచే అమలు చేస్తున్న స్ట్రాటజిక్ డిప్లాయ్మెంట్ ప్లాన్ (ఎస్‌డిపి) కీలక పాత్ర పోషిస్తున్నదని ఆర్‌టిసి ఉన్నతాధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నెలా ఎస్‌డిపి సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, స్వల్పకాలిక – దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకుని, వాటి అమలులో సంస్థ చురు–కై–న చర్యలు తీసుకుంటు–న్నదని వివరించారు. తమ పనితీరు మెరుగుపరచుకోడానికి ఎఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఉన్నతాధికారుల కృషిని అభినందించారు.ప్రపంచంలో ప్రస్తుతం ఎఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఎఐని వినియోగించుకోవాలని భావించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఎఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి ఆర్‌టిసి మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్‌డిపి అమలు, ఎఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స ఈక్విటీ– పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పికి చెందిన త్రినాధబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేసేందుకే ఎఐ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఎఐ వినియోగం వల్ల సేవల్లో మరింత వేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటు–ందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టిజిఎస్ ఆర్‌టిసి నిలవడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో సంస్థ ఈడీలు మునిశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, సిపిఎం ఉషాదేవి, సిఈఐటి శ్రీదేవి తదితరఅధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు నిధులు

**-మొదటిపేజీ తరువాయి:** అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు– ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు.లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 నాటికి) రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

**-మొదటిపేజీ తరువాయి:** పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు– లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు– బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు–న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు– అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు–ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10–15 మీటర్ల ఎత్తున రి–టైనింగ్ వాల్ తో పాటు–, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ పక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు–, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే–అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే–అవుట్ నందు 1,666 కుటు–ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ–టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

**-మొదటిపేజీ తరువాయి:** ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు– చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు–) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ–, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ–సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ– సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ– సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం–టె–లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ– సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ– సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

## బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

**-మొదటిపేజీ తరువాయి:** పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు–తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

## గ్రూప్-1 విజేతలకు ఊరట

**-మొదటిపేజీ తరువాయి:** గ్రూప్–1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్–1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్–1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్–1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు–చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు– జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్–1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

**-మొదటిపేజీ తరువాయి:** కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ–ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు–.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు– లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హాక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు– ప్రచారం చేసుకుంటున్నారు.

## తెలుగుతల్లి ఫ్లైఓవర్‌కు.. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్‌గా నామకరణం

**-మొదటిపేజీ తరువాయి:** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్ లకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. 'స్టార్మ్ వాటర్ డ్రెయిన్ (ఆర్‌సిసిబాక్స్ డ్రెయిన్) నిర్మాణం – సాయి నగర్ ఆర్చ్ నుండి టి.ఐ.ఎఫ్.ఆర్ కాంపౌండ్ వాల్ కల్వర్ట్ వరకు, వార్డు నం.3లోని కృష్ణారెడ్డి నగర్ రోడ్ నం.1, రోడ్డు నం.2, కాప్రా సర్కిల్, చర్లపల్లి లో రూ.285.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించేందుకు కార్పొరేషన్‌కు సిఫార్సు – పరిపాలన ఆమోదం కోరబడింది. సీసీ రోడ్డు నిర్మాణం – అల్వాల్ సర్కిల్ వార్డు నం.133లో హై టెన్షన్ లైన్ మార్గంలో వి.బి.ఆర్ గార్డెన్స్ నుండి ఎస్.ఎన్. రెడ్డి ఎన్ క్లేవ్ వరకు 2025–26 ఆర్థిక సంవత్సర నిధులు రూ.450.00 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మణానికి టెండర్లు పిలిచేందుకు అనుమతి. కాప్రా సర్కిల్ వార్డు నం. 2 లో భవాని నగర్ నుండి బావి బజార్ నాలా మీదుగా ఇ.టి.డి.సి నార్త్ కమలా నగర్ నాలా వరకు రూ.395.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న 'ఆర్‌సిసి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కార్పొరేషన్‌కు సిఫార్సు – పరిపాలన ఆమోదించారు. మల్కాజిగిరి సర్కిల్, డివిజన్ 136లో ఆర్‌కే పురం ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ జోన్ ఆపరేషన్, నిర్వహణ బాధ్యతలను అనుభవజ్ఞులైన ఏజెన్సీకి అప్పగించేందుకు – ఆమోదించారు. మూసాపేటలోని కెపిహెచ్‌బి మల్టీపర్పస్ స్పోర్ట్ కాంప్లెక్స్ లో వివిధ స్పోర్ట్స్ కార్యకాలపాలకు యూజర్ చార్జీలు ఫిక్స్ చేయడం కోసం ఆమోదం కొరకు సమర్పణ. బండ్లగూడ మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకానికి అనుమతి కోరబడింది. జీహెచ్ఎంసీ అవుట్‌సోర్సింగ్/ స్వయం సహాయక సంఘాల వర్కర్ల జీత ఖాతాలను ప్రైవేట్ బ్యాంకులో ప్రారంభించడానికి ప్రతిపాదన' – స్టాండింగ్ కమిటీ ముందు సమర్పించారు. క్రింది అంశాలపై ఆమోదం కోరబడింది. తద్వారా పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ మరియు టెర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లబ్ది కలిగేలా చూడాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

**-మొదటిపేజీ తరువాయి:** అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ–సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

**-మొదటిపేజీ తరువాయి:** ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు– గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు–, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు– మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ–ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా–టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ–ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు–ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు.

# చీకటి లో కాలనీలు నిద్రలో గ్రామ పంచాయితీ అధికారులు

వాంకిడి ,సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):-





వాంకిడి గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ హయం లో ప్రజా పాలన పేరుతో చీకటి పాలన నడుస్తున్నది.కాంగ్రెస్ పాలన లో మండలానికి చెందిన అనేక గ్రామాలకు విధి దీపాలు లేవు. మండల కేంద్రము లోని అంబేద్కర్ ,లక్ష్మి నగర్ కాలనీల్లో గత నాలుగు నెలలుగా వీధి దీపాలు లేక పోవడం తో రాత్రిపూట జనాలు రోడ్లపై నడవడానికి భయపడుతున్నారు.పిల్లలు, వృద్ధులు రాత్రిపూట బయటకి వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని పలు మార్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి కి విన్నవించిన, కార్యదర్శి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బతుకమ్మ, దుర్గా నవరాత్రులు దసరా పండుగ ఉన్నప్పటికీ వీధులలో రాత్రి సమయంలో వీధి దీపాలు లేకుండా చిమ్మ చీకటి గా తయారైందని చిమ్మ చీకట్లో బతుకమ్మ ఎలా ఆడాలని కాలనీవాసులు కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పండగలను దృష్టి లో ఉంచుకొని సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వీధి దీపాలు మరమ్మతు చేసి కొత్త దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# పోస్ట్ బాక్స్ మాయం

**-ఉత్తరాలు రాయడం ఒక్క కళ**

**-70, 80 దశకాల దాకా అందరి ఇళ్లల్లోను సర్వసాధారణంగా కనపడిన దినచర్య.**

**-సేకరణ - ఎం.గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక రిపోర్టర్**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24:






పోస్ట్ అని పోస్ట్ మాన్ కేక వినపడగానే, తల్లి దగ్గర నుంచి ఏమో అని కొత్త కోడలు తొంగి చూడటం... కూతురు రాసిందేమో అని అత్తగారు గబగబా వెళ్లడం.. తన ప్రేయసిదేమో అని భయంతో కూడిన ఆరాటంతోటి పెళ్లి కానీ పిల్లవాడు బయటకి రావడం.... చివరికి పోస్ట్ మ్యాన్ నవ్వుతూ ఈసారి పిన్ని గారికి అమ్మాయి గారి దగ్గర నుంచి అంటూ ఇంట్లో వాడి లాగా వరుసలు కలిపి ఆ ఉత్తరం ఇవ్వటం... ఇవి అనేక సినిమాల్లోనే కాదు 70, 80 దశకాల దాకా అందరి ఇళ్లల్లోను సర్వసాధారణంగా కనపడిన దినచర్య. ఇప్పుడు ఫోన్లలో గంటలు తరబడి మాట్లాడుకున్నా కూడా పొందలేని ఆనందం ఆ చిన్న ఉత్తరంతో ఆ రోజుల్లో అనుభవించారు అనటం అతిశయోక్తి కాదు. ఉత్తరం చదువుతుంటే ఆ రాసిన వారు ఎదురుగుండా కనబడుతున్నంత ఆనందపడేవారు. పోస్ట్ మాన్ తో ఎంత అనుబంధం ఉండేదో పోస్ట్ బాక్స్ మీద కూడా అంత అనురాగం ఉండేది. పెళ్ళికాని పిల్లలు, ఎవరూ చూడకుండా తమ ప్రేమ లేఖలను పోస్ట్ బాక్స్ లో వేయటం నుంచి మొదలుపెడితే, పట్టణంలో ఉన్న పిల్లవాడికి ఉత్తరం రాసి కర్ర సాయంతో చిన్నగా అడుగులు వేసుకుంటూ ఆ పోస్ట్ బాక్స్ దగ్గరికి వచ్చి ముసలి వాళ్లు ఒక్క ఆప్త బంధువుల చేతికిచ్చినట్లు పోస్ట్ బాక్స్ నోట్లో వేయటం అనే దృశ్యాలు ప్రతి ఊరిలోనూ కనపడేది. ప్రతిరోజు తాళం చేత్తో పోస్టు బాక్స్ తెరుస్తూ ఆ ఉత్తరాలన్నీ సంచిలో వేసుకొని తీసుకెళ్లే పోస్ట్ మాన్ అత్యంత ఆప్తుడిగా కనపడుతుండేవాడు అందరికీ. అసలు ఉత్తరాలు రాయడం కూడా ఒక కళే!! క్షేమ సమాచారాలను ఇవ్వడానికే కాకుండా అనేక విజ్ఞానమంతమైన విషయాలను తెలపడానికి కూడా ఉత్తరాలను రాసేవారు ఇదివరకు రోజుల్లో!! అందులో అత్యంత ప్రసిద్ధికి ఎక్కినవి నెహ్రూ గారు తన కూతురు ఇందిరా గాంధీ గారికి జైలు నుండి రాసిన ఉత్తరాలు. అవి ఆవిడకే కాకుండా చదివిన ప్రతి ఒక్కరికి కూడా ఎంతో విజ్ఞానాన్ని అందించేలా అనేక జీవిత సత్యాలను అందులో పెట్టి రాశారు నెహ్రూ గారు. నెహ్రూ గారే కాదు, ఇదివరకు రోజుల్లో కుటుంబ పెద్దలు వాళ్ల పిల్లలకు అనేక విషయాలను ఉత్తరాల ద్వారానే తెలియజేస్తూ ఉండటం అన్ని కుటుంబాలలో అనుభవమున్న విషయమే. పిల్లలేమో పెద్దవారికి రాసే ఉత్తరాల్లో ఎన్నో మర్యాదలు పాటించేవారు సంబోధనలో, విషయాన్ని వ్యక్తపరచడంలో!! ఇక దూరంగా ఉన్న భార్యాభర్తలు, పెళ్ళికాని ప్రేయసి ప్రియులు రాసుకున్న అనేక ప్రేమలేఖలు మీద ఎన్నో సినిమాలు వచ్చి ప్రజలను అలరించాయి. అవి ఆ రోజుల్లో ఎవర్ గ్రీన్ టాపిక్!! వారందరికీ పోస్ట్ బాక్స్, పోస్ట్ మాన్ ఆత్మ బంధువులు!! నా చిన్నతనంలో మా నాన్నగారు అడ్రస్సులు రాసిన కొన్ని పోస్టు కార్డులు నాకు ఇచ్చి, మా బామ్మ గారికి ప్రతివారం 'మేమంతా క్షేమం, మీరు క్షేమమని తలుస్తాను' అని ఉత్తరం రాయమనేవారు. అవి రాసి, తీసుకువెళ్లి నేనే స్వయంగా పోస్ట్ బాక్స్ లో వేయడం ఎంతో సరదాగా ఉండేది. ఆ ఉత్తరం కోసం మా బామ్మ గారు ప్రతివారం పోస్ట్ మాన్ కోసం ఎదురు చూసేది. ఆ ఉత్తరం రాగానే నేను వచ్చినంత ఆనంద పడటం పోస్టు (బాక్స్)తో నాకున్న అనిర్వచనీయమైన అనుబంధం. ప్రతి వీధిలో ఎర్రటి చీర కట్టుకున్న అమ్మవారి లాగా కళకళలాడిపోతూ కనపడేవి పోస్ట్ బాక్సులు ఆ రోజుల్లో!! ఈరోజుల్లోనైతే పోస్ట్ ఆఫీస్ ఉన్నచోటే పోస్ట్ బాక్సులు కనపడుతున్నాయి. ఇకనుంచి ఆ పోస్ట్ బాక్స్ లన్ని మాయమైపోతున్నాయని తెలిసి మనసు చెప్పలేనంత బాధ పడింది. గుర్తు తెచ్చుకుంటే ఎన్నో, ఎన్నెన్నో జ్ఞాపకాలు పోస్ట్ బాక్స్ గురించి మదిలో మెదిలి నాయి. ఇలా పాత బంధాలన్నీ తెంచేసుకుంటున్నామా? అని కించిత్ ఆందోళన కలిగింది. ఈ కాలం వారికి వాటితో ఎటువంటి అనుబంధము లేదు కాబట్టి వారికి ఎలాంటి తేడా కనపడకపోవచ్చు. కానీ ఇప్పుడు 50 దాటిన వాళ్ళందరికీ కూడా పోస్ట్ బాక్స్ తోటి చెప్పలేని అనుబంధం ఉండే తీరుతుంది. మాయం అయిపోయిన అనేక వస్తువులలో పోస్ట్ బాక్స్ కూడా జమ అయ్యింది అని నిట్టూర్చడమే మనం చేయగలిగింది!!!!!

# ఎమ్మెల్యే సంజయ్ ని కలిసిన పలు ఆలయాల నూతన కమిటీ సభ్యులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 24





జగిత్యాల పట్టణ శ్రీనివాస భవాని శంకర ఆంజనేయ దేవాలయం టవర్ మార్కెట్ ఆలయ నూతన రెనోవేషన్ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేయగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. కోదండ రామాలయం ధరూర్ క్యాంప్ ఆలయ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ లు వోద్ది శ్రీలత రామ్మోహన్ రావు, బొడ్ల జగదీష్,జుంబర్తి రాజ్ కుమార్,ఆరుముళ్ళ పవన్ ,ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా చింతకుంట గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24



ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలలో భాగంగా సేవా పక్వాడా కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెపి వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు బీజేపీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా సేవా భావం కలిగిన పార్టీ అని అన్నారు మోదీ గారు నేతృత్వంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నది అని తెలిపారు . ఇట్టి కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు మాల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్రావు, బీజేవైఎం మండల అధ్యక్షులు ఆరె శివ,బూత్ అధ్యక్షులు... రాజేష్,కమలాకర్,మహేష్, మరియు సీనియర్ నాయకులు కాసోజి ప్రతాప్, సురికంటి రాజారెడ్డి,ఉత్కమ్ విష్ణు,భూపతి,మొండన్న, శ్రీహరి,లష్మిరాజాం, వినోద్,దివాకర్,తిరుపతి, లక్ష్మినర్సయ్య,దివాకర్ తదితరులు పాల్గొన్నారు...

## బీరంగూడ గుట్టలో అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం భ్రమరాంబిక అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విశేష అలంకరణలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి దివ్య దర్శనం పొందారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భ్రమరాంబిక అమ్మవారిని ప్రతిరోజు ఒక రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిస్తున్నాం. ఈరోజు ప్రత్యేకంగా అమ్మవారిని శాకంబరిదేవిగా అలంకరించాము. కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్య దర్శనం పొందారు అని తెలిపారు.

## ఆపద్బాంధవు సాయం విడుదల చేయాలి



వాంకిడి,సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):-

ఆపద్బాంధవు సాయం విడుదల చేయాలని జిల్లా పాలనాధికారి కార్యాలయం లో సోమవారం జిల్లా అదనపు పాలనాధికారి యం. డేవిడ్ కు గుర్నులే నవనాథ్ వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ .. వాంకిడి మండలం సరాండి గ్రామానికి చెందిన గుర్నులే సంగీత బాదితుని (సోదరి) 2022లో ప్రాజెక్ట్ కాలువలో పడి మృతి చెందింది. ప్రమాదవశాత్తు మరణాలకి ఆర్థిక సాయం అందించే తెలంగాణ ఆపద్బాంధవు పథకం కింద దరఖాస్తు చేసినా, మూడు సంవత్సరాలు గడిచినా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుండి అందలేదు. మండల తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డిఓ, జిల్లా పాలనాధికారి కార్యాలయాల చుట్టూ తిరిగినా ఉపయోగం లేకపోయిందని మృతురాలి సోదరుడు గుర్నులే నవనాథ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మేము బి.సి. (డి) మాలి కులానికి చెందిన నిరు పేదల మని, వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నామని, సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 24

జగిత్యాల మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి క్యాన్సర్,స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం పరీక్షల సరళిని పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డిఎంహెచ్ఒ ప్రమోద్,డిప్యూటీ డి ఎం ఎచ్ ఒ శ్రీనివాస్, ఎచ్ డి సి సభ్యులు టివి సూర్యం,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,కొత్త ప్రతాప్,రాజు, ఆర్ ఎం ఓ సుమన్,గీతిక,మాజీ కౌన్సిలర్ లు కుసరి అనిల్,ముస్కు నారాయణ రెడ్డి,దుమాల రాజ్ కుమార్,ఎల్ జీ రమేష్,వంశీ బాబు,ప్రవీణ్ రావు, శేఖర్, రహమాన్,వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్ స్టాల్ ను తనిఖీ చేసిన అధికారులు




తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24

హనుమకొండ బస్టాండ్ ను ఆర్టీసీ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఉన్న దుకాణాలను సందర్శించి అక్కడ విక్రయిస్తున్న వాటి ధరలను పరిశీలించారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నారా? అని ఆరా తీశారు. ఎక్కువ ధరకు విక్రయించినట్లు తెలిస్తే చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని వారికి సూచించారు..

## వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ఇద్దరు ఇన్స్పెక్టర్ల బదలీ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తున్న వారిలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ మీ ఆర్ కు బదిలీ చేయగా ప్రస్తుతం సిపిఎబీలో విధులు నిర్వహిస్తున్న కె శ్రీధర్ రావు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.



In pursuance of the orders issued vide reference cite
ispectors of Police of Warangal Police Commissionearte are trans
laces noted against them on administrative grounds with immedi

| Sl. No. | Name of the Inspector of Police S/Sri | Present place of working | |
|---|---|---|---|
| 1 | K. Sridhar Rao | CCRB Warangal | SHO, Dh A. Prav out |
| 2 | A. Praveen | SHO, Dharmasagar PS | VR, Wara |

The ACsP, CSB, CCRB and Kazipet are requested to

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# 'ఎన్ మై స్టైల్ ' వస్త్రాలయంను ప్రారంభించిన పీఏసీ చైర్మన్ గాంధీ



కూకట్‌పల్లి సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

వెంకటరమణకాలనీలో నల్లూరి విష్ణు ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎన్ మై స్టైల్ ' వస్త్రాలయంను గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు ప్రభృతులతో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ బుధవారం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, నాణ్యమైన వస్త్రాలతోపాటు అందరికీ అందుబాటులో ఉండే ధరలతో వ్యాపారాన్ని కొనసాగించాలని సూచిస్తూ నల్లూరి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు చౌదరి, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, వంశీకృష్ణ, నిరంజన్ రెడ్డి, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి రూపంలో మూడవరోజు అమ్మవారు

సంగారెడ్డి సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా, సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట (ఈశ్వరపురంలోని) సత్తా ప్రకారా యుత శ్రీ దుర్గా భవాని ఆలయంలో బుధవారం అమ్మవారిని అన్నపూర్ణ దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు జరిపించారు. సంగారెడ్డి తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామాల వారు కూడా అధిక సంఖ్యలో పాల్గొనడంతో అమ్మవారిని అన్నపూర్ణ దేవి రూపంలో ఎలా చూస్తాము అని విధంగా చాలామంది రావడం విశేషం. ఇస్మాల్ ఖాన్ పేట దుర్గాభవాని ఆలయం అంటే ప్రసిద్ధి చెందినటువంటి శక్తిపీఠం కాబట్టి అట్టి ఆలయానికి పెద్ద చరిత్ర ఉంది అందులో ఇస్మాల్ ఖాన్ పేటకు మంచి దుర్గ భవాని ఆలయానికి వెళ్తే అన్ని మంచి జరుగుతాయని నమ్మకంతో భక్తులందరూ వస్తుంటారు. దీపావళికి అమ్మవారికి లక్ష దీపారాధన కూడా జరుగుతుంది కాబట్టి చాలామంది భక్తులు రావడం విశేషం.

## ఉద్యోగుల సంక్షేమానికి నా వంతు కృషి చేస్తాను అదనపు ఎస్పీ



. సెప్టెంబర్ 24 ( తెలంగాణ పత్రిక )

సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రఘునందన్ రావును టీఎన్జీవో ఆధ్వర్యంలో బుధవారం ఆయన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పనిచేసే ఉద్యోగులకు తన వంతు సహకారం అందిస్తానని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఒక్కరు కూడా శాంతిభద్రతలకు భంగం కలిగి విధంగా చేయరాదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. మనసున్న మంచి మనసులకు మనసుతో కృతజ్ఞతలు తెలపడం కాక మంచి పనులు చేస్తామని ఆయన తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, కార్యదర్శి రవి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హనుమకొండ భువనేశ్వరీ మాత

తెలంగాణ పత్రిక హనుమకొండ షాప్ రిపోర్టర్ సెప్టెంబర్ 24



రామ్ నగరర్ లోని శ్రీ భువనేశ్వరీ మాత ఆలయంలో శరన్న వ రాత్రి ఉత్సాహంలో భాగంగా మూడవరోజు చంద్రఘ0టా అవతారంలో భువనేశ్వరీ మాతా భక్తులకు దర్శనమిచ్చింది సాంప్రదాయ వస్త్రాలతో మహిళలు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని పూజలు చేశారు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూరియా కొరతతో అల్లాడిపోతున్న రైతులు పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది

**-పెబ్బేరులో యూరియా కొరత రైతులకు తప్పని యూరియా కష్టాలు?**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 24:





పెబ్బేరు పట్టణ కేంద్రంలో యూరియా కోసం డీలర్లా దగ్గర రైతులు పడిగాపులు, వ్యవసాయ సీజన్ జోరుగా సాగుతున్న వేళ, రైతులు తీవ్రమైన యూరియా కొరతతో అల్లాడిపోతున్నారు. పంటలకు అత్యంత కీలకమైన యూరియా సరఫరాలో తీవ్ర జాప్యం, డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ పంటల ఎదుగుదలకు యూరియా తప్పనిసరి అని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తమ వ్యవసాయ పనులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?సాగుకు యూరియా ఎందుకు కీలకం? ఖరీఫ్, రబీ సీజన్లలో వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు యూరియా అత్యంత అవసరం. యూరియాలో నైట్రోజన్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది పంటల ఎదుగుదలకు, ఆకుపచ్చగా ఉండటానికి, మంచి దిగుబడి రావడానికి తోడ్పడుతుంది. సరైన సమయంలో యూరియా వేయకపోతే పంటలు బలహీనపడతాయి, చీడపీడల బెడద పెరుగుతుంది, చివరికి దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. యూరియా ?కొరతకు కారణాలు: యూరియా కొరతకు అనేక కారణాలు ఉన్నాయి. సాధారణంగా డీలర్లు, సహకార సంఘాల ద్వారా యూరియా సరఫరా జరుగుతుంది. కానీ ఈ సంవత్సరం, ప్రభుత్వ సరఫరాలో జాప్యం, సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల కొరత ఏర్పడిందని రైతులు, వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి బారులు తీరడం, చివరకు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొందరు ప్రైవేట్ డీలర్లు ఈ పరిస్థితిని అదనుగా తీసుకొని బ్లాక్ మార్కెట్‌లో యూరియా ధరలు పెంచి విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో యూరియా దొరక్కపోతే ఎలా? ఇది రైతుల ప్రాణాల మీదకు తెచ్చే విషయం అని ఒక రైతు వాపోయారు. ప్రభుత్వం సరైన సమయంలో చర్యలు తీసుకొని మాకు అవసరమైన యూరియాను అందించాలి అని వారు డిమాండ్ చేస్తున్నారు. ?ప్రభుత్వంపై ఒత్తిడి యూరియా కొరతపై ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి దీనిపై తక్షణమే దృష్టి సారించి, రైతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని యూరియా సరఫరాను వేగవంతం చేయాలని కోరుతున్నారు. ?భవిష్యత్తు చర్యలు యూరియా కొరత సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు, నిపుణులు సూచిస్తున్నారు. డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను పర్యవేక్షించడం, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడం, అవసరమైన యూరియా సరఫరాను వేగవంతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. రైతులు ఇప్పటికే పెట్టుబడులు పెట్టి తీవ్ర నష్టాల్లో ఉన్నారని, ఈ సమయంలో ప్రభుత్వం వారికి అండగా నిలవాలని రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయి. ?ఈ సంక్షోభం రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. యూరియా సమస్యను వెంటనే పరిష్కరించకపోతే, ఇది పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# బైపాస్ రోడ్డు పనులు నాణ్యత గా చేపట్టాలి

సంగారెడ్డి సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రహదారి పనులను నాణ్యతగా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రహదారి నుంచి బృందావన్ కాలనీకి వెళ్లే రోడ్డుపై గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆదిత్య నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. కాలనీ అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ, రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత లోపం కనిపిస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు కానీ నాణ్యత లేకుండా పనులు చేస్తే ఊరుకునేది లేదని కాలనీవాసులు తెలిపారు. బైపాస్ రోడ్డు పనుల్లో జాప్యం జరుగుతుండడంతో పనుల నాణ్యత కూడా తగ్గుతుంది కాబట్టి బైపాస్ రోడ్డు పనులు వేగవంతం చేసి నాణ్యతగా వేయాలని కాలనీ అధ్యక్షుడు సాయిలు మరియు బైపాస్ రహదారి బృందావన్ కాలనీ ప్రజలు అందరూ కోరుతున్నారు. దుకాణ దారుల వద్ద రోడ్డు వేసి వీరయ్యగల అలాగే ఉంటే మురికి కాలువలు అయ్యాయని ఇలాంటప్పుడు పని చేసే కాంట్రాక్టర్ ప్రతినిత్యం పనిచేసి రోడ్డు వేయాలని లేదంటే ఊరుకోవాలని ప్రజలు తెలిపారు. ఒకరి ఇంటి ముందు వేసి ఒకరు ఇంటి ముందు వేయకపోతే ఇబ్బందులు తలెత్తి అవకాశాలు ఉంటాయి కాబట్టి నాణ్యత లోపం ఉంటుంది కనుక ఇలాంటి లోపాలు లేకుండా నిరంతరం రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**-28 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు.**

**-పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**

**-10 ఏళ్ల బిఆర్ఎస్ ఇస్తామన్న ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది.**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 24 ( తెలంగాణ పత్రిక )





పెద్దపల్లి మండలం అందుగులపల్లి దేవునిపల్లి గ్రామాల్లో బుధవారం రోజున 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేసి వాటి నిర్మాణాలకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపండు సంపత్, బొక్కలా సంతోష్, అర్క్యాటీ సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మణ్, అశోక్, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

వాంకిడి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రం లోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... 2023 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక రాష్ట్రం లోని నిరు పేదలకు ఉచితంగా ఇళ్లు అందిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేశారన్నారు. త్వరలో మిగతా హామీలను కూడా అమలు చేస్తామన్నారు. బతుకమ్మ సందర్భంగా మహిళలకు రెండు చీరలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కారొబారి శంకర్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జాడే సోమ, ఉప్రే ధర్మ, స్థానిక అంబేద్కర్ యువజన సంఘం సమాజ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నా....

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్నివిధాల ముందుకు తీసుకువెళ్ళడానికి అహర్నిశలు కృషిచేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి గణేష్ నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో నెలకొని ఉన్న సమస్యలపై రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పైప్ లైన్ సామర్థ్యం పెంపు, చౌరస్తాలలో హై మాక్స్ వీధి దీపాల ఏర్పాటు, శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల మార్పు, నాలాలలో పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నగర్ నూతన సంక్షేమ సంఘం



కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గత 12 ఏళ్ల కాలంలో గణేష్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మౌలిక వసతులు కల్పించామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల సామర్థ్యాన్ని అభివృద్ధి పరచాలని, కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూన పారిజాత గౌరీష్, మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహా, ఈఈ లక్ష్మీ గణేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్, వివిధ విభాగాల అధికారులు, గణేష్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శరత్ కుమార్ గౌడ్, అడ్వైజర్స్ వెంకటయ్య, కృష్ణా రెడ్డి, చంద్ర శేఖర్ గుప్తా, బాలకృష్ణ, కుమార స్వామి, సంజీవ రెడ్డి, రాజేందర్, సాయి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ చారి, ప్రవీణ్ కుమార్ చారి, వైస్ ప్రెసిడెంట్ సోమేష్ పటేల్, రామకృష్ణ పటేల్, శ్యామ్ సుందర్ రావు, నరసింహులు, అశోక్ యాదవ్, జనరల్ సెక్రటరీ సాయి కుమార్, కోశాధికారి బండారి శ్రీనివాస్ పటేల్, నాగ రమ్య, జాయింట్ సెక్రటరీ యుగంధర్ గౌడ్, జ్యోతి రెడ్డి, శ్రీనివాస్ లతో ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు బాపు నరసింహ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గ్రామాలలో దుర్గామాత దర్శనం

కొడిమ్యాల, సెప్టెంబర్ 24: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు పూడూరు, అప్పారావుపేట గ్రామాల్లోని దుర్గామాత మండపాలను చొప్పదండి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ బుధవారం నాడు సందర్శించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి దయ కరుణలు ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. ముఖ్యంగా సర్పంచుల ఫోరం తాజా



మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు రోడ్డ శరత్, మాజీ మండల అధ్యక్షులు చింతపంటి ఆదయ్య, సురుగు శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ బల్కం మల్లేశం యాదవ్, మాజీ సర్పంచులు ఏగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం, ఒల్లాల లింగాగౌడ్, బైరి వెంకటి,చెట్ పల్లి హరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం పాల్గొన్నారు. అలాగే నాయకులు రామంచ లక్ష్మణ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, మహిళా నాయకురాలు గాదె స్రవంతి, బొజ్జ పవన్, నీలగిరి విద్యాసాగర్ రావు, గడ్డమీది రమేష్ గౌడ్, నిర్వాహకులు ఒల్లాల జలంధర్ గౌడ్, బైరి కార్తీక్, చెన్న నరేందర్, మల్లేశం, భవాని అమ్మవారి భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

-ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తేవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్లో బుధవారము కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సుల్తానాబాద్ పట్టణ, మండలానికి చెందిన 96 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. రూ.96 లక్షల 11 వేల 136 ల విలువగల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు





పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భ జలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,వేగోళం అబ్బయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్,బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి,లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్

తెలంగాణ పత్రిక /కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా..

మిషన్ భగీరథ గ్రిడ్ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలు పస్తులుంటున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ హెచ్చరించారు. బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కి మరియు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి



పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగ ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఎన్నికల సమయంలో కాంట్రాక్టు కార్మికులందరికీ పర్మనెంట్ చేస్తామని అధికారులు వచ్చిన ప్రభుత్వం ఎన్నికల తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించి ఈఎస్ఐ ఈపీఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలని అలాగే 20% బోనస్ కనీస వేతనం 26,000 సమాన పనికి సమాన వేతనం జాతీయ పండుగ సెలవులు ఇతర సమస్యలు పరిష్కరించాలని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి,తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి) జిల్లా కన్వీనర్ చాపిడి బాలేష్, కో కన్వీనర్ షేక్ షకీర్,జంషాద్,కార్మికులు రఫిక్, భగవత్, పురుషోత్తం రవీందర్ కుమార్,సోహైల్, వెంకటేష్, తాజ్, లక్ష్మణ్,శివ,విజయ్, నాగరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు..

# దుర్గామాత చంద్రఘంట రూపంలో దర్శనం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్ సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యం లో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో బుధవారం మూడవ రోజున అమ్మవారు చంద్రఘంట అలంకార రూపంలో దర్శనమిచ్చారు. కాగా అమ్మవారికి ఆత్మకూర్ మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ దంపతులు గూడెపాడ్ మార్కెట్ డైరెక్టర్ కాడబోయిన రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైరాల సుగ్రీవ్, రాసమల్ల రామకృష్ణ, ఉప్పుల సురేష్ ,ఉప్పుల దేవేందర్ ,బుర సాయి మాధవ్ ,పైండ్ల సంతోష్, వైనల భారతమ్మ భక్తులు పాల్గొన్నారు.



# అలంకరణ శ్రీ గాయత్రీ దేవిగా ముమ్మా దేవి

-దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా





తెలంగాణ పత్రిక సెప్టెంబర్24

సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని ముమ్మదేవి అమ్మవారు బుధవారం గాయత్రీ దేవిగా ముమ్మా దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు, డిప్యూటీ తాసిల్దార్ నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది దేవాలయ యూత్ సభ్యులు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయానికి రూ. 30,000/- విరాళం అందజేత

-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 24 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సోనాల మండలంలోని సూర్య నగర్ (సాకేర) గ్రామంలో గల దుర్గాదేవి ఆలయాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం పోచమ్మ ఆలయాన్ని దర్శించుకొని రూ. 30,000/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సాకేర ఎస్సీ కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే గారికి మహిళలు సన్మానించారు. వీరి వెంట మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపి స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సదానంద్, సురేందర్ యాదవ్, దివాకర్ రెడ్డి, అభిలాష్, మెడిచేల్మా ప్రవీణ్, ఈశ్వర్, బాబులాల్, రూప్చంద్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

-ఆటపాటలతో దుందాంగా బతుకమ్మ వేడుకలు.




సదాశివనగర్, సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల ప్రభుత్వ జూనియర్ కశాళాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థినులు సంప్రదాయం ఉట్టిపడేలా చీర కట్టులో అందంగా ముస్తాబై బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది అంతా కలిసి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రతి ఏడాది బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజువారి జీవితానికి భిన్నంగా కళాశాల అధ్యాపకులతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేయడం ఆనందంగా ఉందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## ధాన్యానికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు

-జి జె ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 24.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. ధాన్యానికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలను మానుకోవాలని అవకతవకలు చేసిన వారు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదరణలతో తప్పించుకున్నారని కొందరు పని కట్టుకొని ఆరోపించడం సరైనది కాదని. ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్ధరహితం అని జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి. ఖండించినారు. ఎమ్మెల్యే గారు సంఘం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని మాట్లాడినారు.

## వరంగల్ MGM లో ఆక్సిజన్ అందక పసికందు మృతి

తెలంగాణ పత్రికా హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24

వరంగల్ MGM ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక రెండు నెలల పసికందు మృతి చెందింది. అస్పత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆక్సిజన్ అందక శిశువు మృతి చెందినట్లు కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి నిర్వహణ లోపం వల్లే ఈ ఘటన చేసుకుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎర్ర కమలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సహాయంతో



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 24.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బీసీ కాలనీలో అనారోగ్యం చేత ఎర్ర కమలమ్మ పరమపదించినారు, ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతురాలి కుమారుడు ఎర్ర గుట్ట కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం కల్పించినారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు గుట్ట ధర్మకర్త కొడితల కర్ణాకర్ దామెర అంజయ్య బుర్ర మల్లేష్ కొప్పుల బాలరాజు జినుకల మల్లయ్య లోతుకుంట రాములు నల్ల రాములు ఎలిమినేటి పెంటయ్య ప్రభాస్ నరేష్ నారాయణ నల్ల రామచందర్ కొప్పుల దాసు ఎండి దస్తగిరి శివరాత్రి యాదయ్య బత్తిని నరసింహ బై కానీ బిక్షం బద్దం భీమార్జున్ రెడ్డి జినకాల నరసింహ య్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై కార్మిక పోరాటాలు

-ఏ.ఐ.టి.యు.సి.జిల్లా కార్యదర్శి కదారి సునీల్

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



భారత దేశ వ్యాప్తంగా అసంఘటిత కార్మిక వర్గానికి అనేక పోరాటాలు నిర్వహించి అసంఘటిత ప్రభుత్వ హాయంలో కార్మిక వర్గానికి భద్రత భరోసా ఇవ్వడానికి భవన నిర్మాణ సంక్షేమం ఇతర కార్మికులకు వర్తించేలా లేబర్ ఇన్సూరెన్స్ సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని ఏ.ఐ.టి.యు.సి. పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కదారి సునీల్ స్పష్టం చేశారు. ఈ స్కీమ్ వల్ల దేశంలో లక్షలాదిమంది అసంఘటిత కార్మిక భవన నిర్మాణ ఇతర రంగాల కార్మికుల ప్రయోజనాలు పొందుతున్నారని ఈ స్కీంను ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు సునీల్ మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అనేక పోరాటాల ఫలితంగా కొన్ని కీలక నిర్ణయాలు చేసిందని అన్నారు.ప్రమాదం జరిగి మరణిస్తే 10 లక్షలు సహజ మరణానికి 2 లక్షలు పెంచుతూ, నిర్ణయం చేసిందని ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ ఈ స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని జీవో నెంబర్ 12 తీసుకువచ్చి 346 కోట్ల రూపాయలను ప్రైవేట్ సంస్థలకు అక్రమంగా ఇవ్వడం అన్యాయమని అన్నారు. జీవో నెం.12 ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వమే సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న క్లేములను వెంటనే పరిష్కారం చేయాలని సి ఎస్ సి సంస్థ నుండి హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులతో పోరాటాలు ఉధృతం చేస్తామని ఏఐటియుసి కార్యదర్శి కదారి సునీల్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రాష్ట్రానికి దిశ దారి చూపగల ఏకైక పార్టీ బిఆర్ఎస్

-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.

కోరుట్ల మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 24

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి ఐదు లక్షల పదివేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎప్పుడూ తోడుగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని స్పష్టం చేస్తూ మన రైతులకు యూరియా కొరత రాకుండా చూసిన పార్టీ మనది అని వివరించారు.కానీ, కాంగ్రెస్ పార్టీకి మాత్రం కొత్త ఆలోచనలు రావు.రైతుల కోసం, పేదల కోసం ఏదైనా చేయాలనే తపన వాళ్లలో లేదు అని ఎమ్మెల్యే అన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెంచిన బీడీ కార్మికుల పెన్షన్, ప్రారంభించిన రైతు బంధు, రైతు భీమా కల్యాణలక్ష్మి వంటి పథకాలను



గుర్తుచేస్తూ,ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా పనిచేశాం.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి నూతన పథకాలు ఎక్కడ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో బీఆర్ఎస్ చేసిన కృషిని వివరించారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే సమయంలో రాష్ట్ర ఆదాయం నెలకు కేవలం 4,000 కోట్లు మాత్రమే ఉండేది.కేసీఆర్ కృషితో, శ్రమతో దాన్ని 18,500 కోట్లకు పెంచారని వివరించారు.అవినీతి లేకుండా,అభివృద్ధి దిశగా నడిపాం అని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో భూమి ధరలు పడిపోయాయి. రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా సార్లు రైతు బంధు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లాగా ఎప్పుడు గొప్పలు చెప్పుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 3 సార్లు రైతుబంధు ఎగవేసి, ఒకసారి ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారని గుర్తు చేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల నిర్లక్ష్యం అని మండిపడ్డారు. ప్రజల కోసం, రైతుల కోసం నిజమైన శ్రేయస్సు సాధించేది కేవలం బీఆర్ఎస్ మాత్రమే అని పేదల కన్నీళ్లు తుడిచేది మన పార్టీ అని,రాష్ట్రానికి దిశా,దారి చూపగల సామర్థ్యం ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాటులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణంలోని పలు చెరువులు, కుంటల వద్ద చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ బుధవారం పరిశీలించారు. పట్టణంలోని రంగదాంపల్లిలో బతుకమ్మ కుంట వద్ద బతుకమ్మ ఏర్పాట్లను బారికేడ్, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం 3వ వార్డులోని బురుజుకు ప్రతి సంవత్సరం దసరాకు రంగులు వేయించాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. బురుజు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని.. త్వరలోనే రంగులు వేయిస్తానని తెలిపారు. చింతల్ చెరువులో పేరుకు పోయిన గుర్రపుడెక్కను తొలగించాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్



దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కుమ్మరింకుంట వద్ద బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించి అన్ని చెరువులో ఉన్నటువంటి బతుకమ్మపూలను ఎప్పటికప్పుడు తొలగించి సేంద్రియ ఎరువు తయారీకి కొరకై తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. లింగారెడ్డిపల్లి చెరువువైపు వెళ్లే మార్గమధ్యంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా పరిశీలించారు. పట్టణంలో ఎక్కడ కూడా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని



ఆదేశించారు. లింగారెడ్డిపల్లి చెరువు, గాడి చర్లపల్లి చెరువు, ఇమాంబాద్ కుంట, ఎర్ర చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించి స్వచ్ఛత హీ సేవా - 2025 లో భాగంగా చెరువులోని బతుకమ్మ పూలను తొలగించారు. అనంతరం విజయదుర్గ కాలనీలో పర్యటించడం జరిగింది. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు గారు,మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, బర్ల మల్లికార్జున్(కౌన్సిలర్), తిరుమల్ రెడ్డి, బందారం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఊరు ఊరికో జమ్మి చెట్టు ని- గుడి గుడికో జమ్మి చెట్టు" ఉద్యమంలో భాగంగా

-కొడిమ్యాల వెంకటేశ్వర ఆలయంలో జమ్మి మొక్క నాటడం

కొడిమ్యాల, సెప్టెంబర్ 24: తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ పూజలు నిర్వహించి, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆలయ ఆవరణలో జమ్మి మొక్కను నాటారు.ఈ కార్యక్రమం మాజీ రాజ్యసభ సభ్యులు.జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన"ఊరు ఊరికో జమ్మి చెట్టు - గుడి గుడికో జమ్మి చెట్టు" పర్యావరణ కార్యక్రమంలొ భాగంగా జరిగింది.ఈ సందర్భంగా



వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ "ప్రతి దసరాకు జమ్మి చెట్టుకు ఉన్న ప్రాధాన్యతను మనం మర్చిపోకూడదు. మన సంప్రదాయాలను గుర్తు చేస్తూ, పర్యావరణ పరిరక్షణ దిశగా ఈ మొక్కలు నాటడం జరగుతోంది. ఆలయ ప్రాంగణంలో జమ్మి మొక్క నాటడం గర్వకారణం." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి సభ్యుడు అంకం రాజేశం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, రామంచ లక్ష్మణ్, బైరి వెంకటి, రామచంద్రం, మధుసూదన్, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు, ప్రజల్లో సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి ప్రోత్సాహం లభిస్తోంది.

## మునగాల మండల జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో వేమూరి సత్యనారాయణ

మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక)

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే మునగాల మండల జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించానని, అలాగే క్రీడ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతుగా కృషి చేశానని, గ్రామంలో జరిగే కోదండరామస్వామి కళ్యాణము సందర్భంగా గత 15 సంవత్సరాలుగా పేదలకు ఉచిత వస్త్రదానం నిర్వహిస్తూ వివిధ గ్రామాలలో ఉన్న పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు,దాతల సహకారంతో ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గతంలో 200 రూపాయల పెన్షన్లు అర్హులైన వారికి ప్రతినెల 200 రూపాయల చొప్పున మూడు సంవత్సరాల పాటు అందించామని. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ దేవాలయాల కళ్యాణం సందర్భంగా ఆయా పరిధిలో ఉన్న పేదలకు ఉచిత వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించామని గతంలో వార్డు సభ్యుడిగా ఉండి గ్రామపంచాయతీలో అభివృద్ధికి తన వంతు కృషి



చేశానని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అన్యాక్రాంతమైన దేవాలయం భూములు ఆక్రమణకు గురైన ఇతరత్రా భూములు కాపాడడానికి ఎన్నో రకాల వినుత కార్యక్రమాలు చేపట్టినట్లు ,అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రత్యేక కృషి చేసినట్లు, గ్రామ మండల నియోజకవర్గస్థాయి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ గ్రామ అధికారుల మొదలుకొని గ్రామపంచాయతీ ప్రజాప్రతినిది నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి అధికారుల నేతల వరకు సమస్యలను తీసుకువెళ్లడం, కరోనా లాంటి విపత్కర సమయాల్లో బాధితులకు అండగా నిలవడం కవులను కళాకారులను రచయితలను రైతులను విద్యార్థినీ విద్యార్థులను గ్రామపంచాయతీ సిబ్బంది మరియు వివిధ రకాలుగా క్షేత్రస్థాయిలో పనిచేసేవారిని సన్మానించడం అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు ఆపన్న హస్తం అందించడం నేషనల్ హైవే 65 పై జరిగే ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వాలు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత మద్యానికి మత్తుకు బానిసలు కాకుండా మోటివేషన్ చేయడం పిల్లలు కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడే లాగా చైతన్యం చేయడం, సామాజిక కార్యకర్తగా రాజకీయాలకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ఒక సారి జడ్పిటిసి అవకాశం ఇస్తే మండలంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రజల తరఫున పోరాడే వ్యక్తిగా ప్రశ్నించే గొంతుగా, అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు.

## అసత్యపు ఆరోపణాలను మానుకోవాలి

-జి జె ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 24.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. ధాన్యానికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలను మానుకోవాలని. అవకతవకలు చేసిన వారు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదరణలతో తప్పించుకున్నారని కొందరు పనికట్టుకొని ఆరోపించడం సరైనది కాదని. ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్ధరహితం అని జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి. ఆరోపణలు ఖండించినారు. ఎమ్మెల్యే గారు సంగెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని మాట్లాడినారు.



# మున్సిపల్ కమీషనర్ పై దాడి శోచనీయం

- అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదు.
- నల్ల బ్యాడ్జిలతో నిరసన
- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్.

హుజురాబాద్ సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మహబూబ్ నగర్ మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి బూతులు తిడుతూ దాడి చేయడం శోచనీయమని, అటువంటి వ్యక్తులపై కటిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ పక్షాన, కమీషనర్ అసోసేషన్ పక్షాన తీవ్రంగా ఖండిచారు. బుధవారం దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదని, అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాదికారులు స్పందించి మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని, మహబూబ్ నగర్ కమీషనర్ పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెలబుల్ కింద అరెస్టు చేయాలని అయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక, రేయి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే డిపార్ట్మెంట్ మున్సిపల్ మాత్రమేనని, ఇలాంటి దాడి చేసిన వ్యక్తిపై భవిషత్తులో ఎన్నికల్లో పోటి చేయకుండా కటిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఈ పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని, మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నామని, ఆయనకు జమ్మికుంట మునిసిపల్ పక్షాన సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై కటిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ వికాస్, జె ఏ ఓ రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసుర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# క్లస్టర్ల వారిగా యూరియా టోకెన్ల పంపిణీ

నూతనకల్,సెప్టెంబర్ 24,(తెలంగాణ పత్రిక)



ఉన్నత అధికారుల సూచన మేరకు నూతనకల్ మండలంలోని నూతనకల్ క్లస్టర్ పరిధిలోని చిల్పకుంట్ల , నూతనకల్ , ఎర్రపహాడ్ గ్రామ రైతులకు నూతనకల్ రైతు వేదిక నందు తేదీ 25-09-2025 నాడు, దిర్శనపెల్లి క్లస్టర్ రైతులకు 26.09.2025 న దిర్శనపల్లి, పెద్దనీమీల, బికుమల్ల,కొత్త తండా గ్రామాలకు ఉదయం 7:00 గంటలనుండి యూరియా కొరకు టోకెన్లు ఇవ్వడం జరుగుతుంది., ఇట్టి టోకెన్లు పొందిన రైతులకు యూరియా బ్యాగులు నూతనకల్ క్లస్టర్ రైతులకు తేది 27-09-2025 నాడు,దిరిసినపెల్లి క్లస్టర్ రైతులకు29.092025 నాడు ఉదయం 7:00 గంటలనుండి నూతనకల్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము (PACS) నందు యూరియ ఇవ్వడం జరుగుతుంది. కావలసిన పత్రములు 1..భూమి పట్టాదారు పాసు పుస్తకము జిరాక్స్ కాపీ 2.రైతు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకొని రాగలరు. గమనిక :సంబంధిత జిరాక్స్ కాపీలు తీసుకు రాని రైతులకు యూరియా టోకెన్లు ఇవ్వబడవు.

# జగిత్యాల పట్టణ,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

-దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ,దసరా పండుగలను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 24




జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఈరోజు ఆకస్మికంగా జగిత్యాల పట్టణ,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను,రిజిష్టర్ లను పరిశీలించి,రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశు భ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని,బ్లూకోల్ట్స్,పెట్రోల్ కార్ నిరంతరం 24 గంటలు గస్తీ నిర్వహించాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు,దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు.మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ,పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు.ఎస్పీ వెంట సీఐ కరుణాకర్, ఎస్ఐ లు కుమారస్వామి, మల్లేష్,రవి కిరణ్ ,సుప్రియ,సిబ్బంది పాల్గొన్నారు.

# మొండ్రాయిలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ శిబిరం



కొడకండ్ల సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

మండలంలోని మొండ్రాయి ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శీతాకాల శిబిరాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జితేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జితేందర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల గురించి మాట్లాడుతూ నేను నాకోసం కాదు నీకోసం, మనం మనకోసం కాకుండా ఇతరులకు ఏం చేశాము, సమాజానికి ఏం చేశాము అనే భావనతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పనిచేస్తారన్నారు. మానవసేవే మాధవసేవ అని తెలియజేస్తూ సమాజానికి ఎంతో కొంత మనంకూడా ఉపయోగపడాలని విద్యార్థిని, విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను, చెత్తా చెదారం తొలగించి శుభ్రం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ చాగంటి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ డాక్టర్ బి జాంబ, గ్రామపెద్దలు చెంచు యాదగిరి, మచ్చ మల్లేష్ , స్థానిక గ్రామప్రజలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# బస్తీ దావకాన నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





బస్తీ దవాఖాన ద్వారా నాణ్యమైన వైద్య సేవలందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ తో కలిసి కామారెడ్డి పట్టణంలోని హరిజనవాడ బస్తీ దవాఖానను సందర్శించి బస్తీ దవాఖానాలో అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి వైద్యులు మరియు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బస్తి దావకానకు వచ్చినటువంటి రోగులను బస్తీ దావకానాలో అందుతున్నటువంటి సేవలను అడిగి తెలుసుకుని వారికి బస్తీ దవాఖాన యొక్క ప్రాధాన్యతను వివరించి ఎలాంటి వైద్యసేవలు అవసరమైన తక్షణమే బస్తీ దవాఖానను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. అలాగే అధిక వర్షాల వలన సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రితో పాటు ఆసుపత్రి పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బస్తీ దవఖానకు పక్కన నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణం పరిశీలించి నాణ్యతగా, వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యేలా పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాహసిల్దార్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



ముధోల్,సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక)

సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సీస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తంగేడుపూలు, వివిధ రకాల పువ్వులను సేకరించి అందంగా బతుకమ్మను ముస్తాబు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ ఎస్సై, కళాశాల ప్రిన్సిపాల్ నృత్యాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపా ల్ కనక మహాలక్ష్మి మాట్లాడు తూ.. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని వారం రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించుకోవచ్చు అని తెలిపారు.. విద్యార్థులు ప్రకృతికి హాని కలగని పూలు, రంగులతో బతుకమ్మను ముస్తాబు చేసి సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సీఐ మల్లేష్,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలకు భూమి పూజ

కొడకండ్ల సెప్టెంబర్ 24 ( తెలంగాణ పత్రిక):



పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలకేంద్రంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు బుధవారం భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతీ ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. యశస్వి రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి మండలంలోని అన్ని గ్రామాలకు అధికమొత్తంలో ఇండ్లను ఇచ్చి పేదప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు. ఇల్లురాలేదని ఎవరూ దిగులు చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటివిడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణదశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇళ్లు మంజూరైనా ఇంటినిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళాసంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు తెలిపారు .ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందె యాకయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దూలం సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేశ గాని కుమార్ స్వామి , మసురం మనోహర్,ఎన్నం, శ్రీనివాస్ ,దేశగాని సోమయ్య , దేశ గాని శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కోర్టు పిపిగా శ్రీనివాస్

ఆసిఫాబాద్ రూరల్ సెప్టెంబర్ 24



ఆసిఫాబాద్ ఫోక్సో కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మహెూల్కర్ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు తన నియామకానికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు బుధవారం బాధ్యతలు చేపట్టడంతో న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం

నూతనకల్ సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తాళ్ళ సింగారం గ్రామ పంచాయతీ లో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి A.లిఖిత్ మాట్లాడుతు క్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం,2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం అని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఎక్సరే శిబిరంలో 114 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో .చరణ్.Communty health officer శిరీష MLHP మనీషా MLHP దీపిక MLHP మహేష్ TB supervisor Seetharam reddy HA, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు L. శాంత సెకండ్ ANM మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రుల చిత్రపటాలకు పూలాభిషేకం



సత్తుపల్లి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

2024-25 ఆర్థిక సంవత్సర సింగరేణి లాభల్లో సింగరేణి కార్మికులకు లాభాలు ప్రకటించి దసరా పండుగ సందర్భంగా బోనస్ అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎంపీ రామ సహాయం రఘు రాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, రాష్ట్ర మంత్రుల, సింగరేణి ఉన్నత అధికారులకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, పీవో చిత్రపటాలకు సత్తుపల్లి కిష్టారం ఓసి లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పులాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎంపీలు, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు,

## ఆర్టీసీలో దసరా లక్కీ డ్రా

- డిపో మేనేజర్ రాజశేఖర్

తెలంగాణ పత్రిక/కొమురం భీం అసిఫాబాద్ జిల్లా :



దసరా పండుగ సందర్భంగా ఈనెల 27వ తేదీ నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు అసిఫాబాద్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే వారికి ప్రత్యేక లక్కీ డ్రా స్కీమ్‌ను అమలు చేస్తున్నట్లు డిపో మేనేజర్ కె.వి. రాజశేఖర్ తెలిపారు. ఈ స్కీమ్‌లో సూపర్ లగ్జరీ, లహరి బస్సులు మాత్రమే ఉండనున్నాయి. స్కీమ్‌కు సంబంధించిన అన్ని ప్రధాన అసిఫాబాద్, కాగజ్నగర్ బస్టాండ్‌లలో లక్కీ డ్రా బాక్సులు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ప్రయాణం చేసిన తర్వాత టికెట్ వెనుక భాగంలో పేరు, చిరునామా, మొబైల్ నంబర్ వ్రాసి, బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్స్‌లో వేయాలి. లక్కీ డ్రా నిర్వహణ తేదీ అక్టోబర్ 8న సాయంత్రం 4 గంటలకు రీజినల్ మేనేజర్ కార్యాలయం ఆదిలాబాద్ నందు లక్కీ డ్రా నిర్వహించబడుతుంద . మొదటి బహుమతి: రూ. 25,000 రెండో బహుమతి: రూ. 15,000 మూడో బహుమతి: రూ. 10,000 దసరా పండుగను పురస్కరించుకుని ఆర్టీసీ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

## అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనం



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని, ఇల్లంతకుంట మండల కేంద్రంలో దుర్గాదేవి మండపం వద్ద ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అమ్మవారు మూడో రోజు అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చి ఆశీర్వచనాలు అందించారు.అనంతరం మండపం వద్ద అన్నప్రసాద వితరణ జరగగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భవాని స్వాములు, పురోహితుడు రాజుశర్మ , అధ్యక్షుడు నాగ సముద్రాల బాలకృష్ణహిందూ వాహిని సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పెద్దపీట

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక



విద్యార్థులు తరగతి గదుల్లోనే కాకుండా ఇతర రంగాలలో కూడా చురుకుగా పాల్గొని సర్వతోముఖ అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రత్యేక కార్యక్రమాలకు బుధవారం సమయాన్ని కేటాయించింది. సాంకేతికత, స్థిరత్వం, చర్చ, సామాజిక సేవ, సృజనాత్మకతతో ప్రాంగణం సందడిగా మారింది. ఈఈసీఈ విద్యార్థుల కోసం రోబోటిక్స్ 2.0 వర్క్‌షాప్, జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) కొత్త సభ్యుల నియామకం ప్రారంభమయ్యాయి. హరిత వాతావరణం కోసం చరైవేతి విద్యార్థి విభాగం టాలెంట్ కేఫ్ వెనుక మొక్కలు నాటింది. డిబేట్ సొసైటీ ఆధ్వర్యంలో HYLE-7 పేరిట వాదోపవాద పోటీ నిర్వహించగా, ఎన్ఎస్ఎస్ దినోత్సవంలో భాగంగా కొత్త వాలంటీర్లకు స్వాగతం పలికారు. కెరీర్ సంసిద్ధత కోసం టీఎఫ్‌సీ రూపొందించిన బియాండ్ నంబర్స్ లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. బీటెక్‌లో మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపికపై కొత్త విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆవిష్కరణ, సేవ, వ్యక్తిగత వృద్ధి ద్వారా విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా, భవిష్యత్తు నిపుణులుగా తీర్చిదిద్దడం గీతం విశ్వవిద్యాలయ లక్ష్యమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## రిజర్వేషన్ అనుకూలిస్తే మునగాల మండల జడ్పిటిసి అభ్యర్థిగా బరిలోకి కృషి చేసేందుకు సిద్ధం

-సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ-

మునగాల : సెప్టెంబర్ 24(తెలంగాణ పత్రిక)



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే మునగాల మండలం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నా నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. గత 15 ఏళ్లుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, క్రీడా ఆధ్యాత్మిక, మరియు గ్రామ కోదండ రామస్వామి కళ్యాణం లో తనవంతుగా 15 సంవత్సరాలుగా పేదలకు ఉచిత వస్త్రదానం, వివిధ గ్రామాలలో ఉన్న పేదలకు వృద్ధులకు వికలాంగులకు దాతల సహకారంతో ఉచితంగా సహకారం అందించడం. గతంలో 200 రూపాయల పెన్షన్ల కు అర్హులైన వారికి ప్రతినెల 200 రూపాయల చొప్పున మూడు సంవత్సరాల పాటు అందించామని. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ దేవాలయాల కళ్యాణం సందర్భంగా ఆయా పరిధిలో ఉన్న పేదలకు ఉచిత వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించామని. గతంలో ఉమ్మడి ఆకుపాముల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా ఉండి ఉమ్మడి గ్రామపంచాయతీలో అభివృద్ధికి తన వంతు కృషి చేశానని వార్డు మెంబర్ల ఫోరం మండల అధ్యక్షుడిగా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడం. గ్రామాలలో ఉన్న సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అన్యాక్రాంతమైన. దేవాలయం భూములు ఆక్రమణ కు గురైన ఇతరత్రా భూములు కాపాడడానికి ఎన్నో రకాల వినుత కార్యక్రమాలు చేపట్టినట్లు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రత్యేక కృషి చేయడం, గ్రామ మండల నియోజకవర్గస్థాయి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ గ్రామ అధికారుల మొదలుకొని గ్రామపంచాయతీ ప్రజాప్రతినిది నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి అధికారుల నేతల వరకు. సమస్యలను తీసుకువెళ్లడం.కరోనా లాంటి విపత్కర సమయాల్లో. బాధితులకు అండగా నిలవడం. కవులను కళాకారులను రచయితలను రైతులను విద్యార్థినీ విద్యార్థులను గ్రామపంచాయతీ సిబ్బంది. మరియు వివిధ రకాలుగా క్షేత్రస్థాయిలో పనిచేసేవారిని సన్మానించడం.అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు ఆపన్న హస్తం అందించడం. నేషనల్ హైవే 65 పై జరిగే ప్రమాదాలను. అరికట్టడానికి ప్రభుత్వాలు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత మద్యానికి మత్తుకు బానిసలు కాకుండా. మోటివేషన్ చేయడం పిల్లలు కన్న తల్లిదండ్రుల ను. వృద్ధాప్యంలో. కంటికి రెప్పలా కాపాడే లాగా చైతన్యం చేయడం. ఇలా సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం నిత్యం పరితపించే. సామాన్య సామాజిక కార్యకర్తగా. రాజకీయాలకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ఒక సారి జడ్పిటిసి గాఅవకాశం ఇస్తే. మండలంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రజల తరఫున పోరాడే వ్యక్తిగా ప్రశ్నించే గొంతుగా మీకు అన్నివేళలా అండగా ఉంటానని కావున ఒకసారి మండల ప్రజలను కోరుకుంటున్నట్లు సత్యనారాయణ తెలిపారు.

## హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి

-ఎర్రబెల్లి సంపత్ రావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు

హుజూరాబాద్ సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానలో సూపర్వైజర్, పేషంట్ కేర్,సెక్యూరిటీ గార్డ్, ఇతరాత్ర పనులు చేయడానికి ప్రభుత్వం వద్ద కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అర్హత లేనటువంటి వ్యక్తులను వేల రూపాయలు వారి వద్ద తీసుకుని ఉద్యోగంలో పెట్టుకోవడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు.దాని కారణంగా హాస్పిటల్ కు వచ్చే రోగులను సరిగ్గా పట్టించుకోకపోవడమే కాకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇక్కడ సరైన చికిత్స జరగదని మీరు ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్ళండి అని వరంగల్, హన్మకొండ,కరీంనగర్, జమ్మికుంట లాంటి ప్రాంతాలకు పంపించి పేద ప్రజలను ఘోరంగా మోసం చేశారని సంపత్ రావు ఆరోపించారు. ప్రైవేట్ హాస్పటల్స్ తో కుమ్మకై లక్షల రూపాయలు కమిషన్ తీసుకొని రోగులకు తీవ్ర నష్టం చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో జిల్లా కలెక్టర్ గారు దీనిపైన విచారణ జరిపి అక్రమాలు జరిగాయని నిర్ధారన కావడంతో సుమారు 20మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారని సంపత్ రావు వాపోయారు.కానీ ఎలాంటి అర్హత లేకున్నా వేల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇచ్చిన హాస్పిటల్ కాంట్రాక్టర్ పైన చైర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పేద ప్రజలను (రోగులను) నిండా ముంచడానికి కారణమైన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని అతని కాంట్రాక్ట్ రద్దు చేయాలని సంపత్ రావు డిమాండ్ చేశారు.లేనట్లయితే ఇలాంటి అక్రమార్కులకు (కాంట్రాక్టర్) అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు.

# బతకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో సత్తుపల్లి బాలికల ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించిన బతకమ్మ సంబరాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, వేలాది మంది మహిళలు, సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ తో కలిసి నిర్వహించిన బతకమ్మ ఉత్సవ వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, ఆశ ఫౌండేషన్ చైర్మన్, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని బతకమ్మ ఆడి పాడారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు, సత్తుపల్లి నియోజకవర్గ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి అందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషం గా వున్నారని, ముఖ్యం గా ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా మహిళలు ఇంట పండుగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఏఫ్డివో , ఎంపీడీఓ, ఎమ్మార్వో , ఎస్సై, సిడిపిఓ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, మున్సిపల్ ఉద్యోగులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పై విరుచుకుపడ్డ

**-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సెప్టెంబర్ 24 ఖమ్మం నగరం మాల మహానాడు ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి పాల్గొని ఈ సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ పేరుతో 30 సంవత్సరాలుగా దళితులను రాజ్యాధికారానికి పోకుండా చేసిన మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు తొలగించే కుట్ర జరుగుతుంది గతంలో ఎస్సీ అట్రాసిటీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బిజెపి సుప్రీంకోర్టు ద్వారా చట్టాన్ని తొలగించే సూచన చేస్తే మేము తొలగించినాము అని సుప్రీంకోర్టు ఒప్పుకుంది దళిత గిరిజనులు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై నిరసనలు వ్యక్తం చేస్తే సుప్రీంకోర్టు వెనక్కు తగ్గి అట్రాసిటీ చట్టాన్ని పార్లమెంట్లో యధావిధిగా ఉంచారు ఇది దళితుల రెండవ విజయం గా భావించారు దీన్ని పసిగట్టిన పార్టీలు అగ్రవర్ణ ఆధిపత్య రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను విడగొట్టాలని రాజకీయ పార్టీలు



సఫలమయ్యాయి వర్గీకరణ పేరుతో రెండు రాష్ట్రాల్లో మాలలకు తీవ్ర నష్టం జరిగింది తెలంగాణ రాష్ట్రం వస్తే దళితులు ముఖ్యమంత్రి అవుతాడనుకుంటే కాకుండా చేశారు రిజర్వేషన్ల పేరుతో అటెండర్ పోస్టులు ఇచ్చి ఆఫీసర్ పోస్టులు అన్నీ ఆధిపత్య కులాలకు దోసి పెట్టారు. భూములను పంచుతామని ఒకటి ఆరా పంచి వేల ఎకరాలు అధిపత్యా కులాలే దోచుకొని తిన్నాయి ఇవన్నీ అరికట్టాలంటే ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి వన్ మాన్ వన్ ఓట్ వ్యాల్యూ నినాదంతో మన ఓట్లు మనమే వేసుకుని రాజ్యాధికారానికి కాకపోతే భవిష్యత్తు తరాల పిల్లలకు బానిసలుగా తయారు చేస్తారు అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి జాతిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతెటి వీరభద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రాలో అమలు అయినా ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలంటే తమిళనాడులో జరిగిన జల్లికట్టు ఉద్యమం లాగా మాలలు మలిదశ ఉద్యమంలో పాల్గొని హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వెనక్కు పిలిచే విధంగా మాల మేధావులు కవులు కళాకారులు మహిళలు విద్యార్థులు ఉద్యమ నిర్మాణాన్ని నిర్మించకపోతే చివరకు రిజర్వేషన్లు ఎత్తివేసి కుట్ర రాజ్యాంగ మార్చే కుట్ర జరగబోతుంది అని మనువాద సిద్ధాంతములో చివరకు దళితులకు మూతికి ముంత ముడ్డికి చీపురు చేతికి గంట చేతుల్లో పెట్టి దళితులను ఊరి బయటకు నెట్టి వేస్తారని గుంతెటి వీరభద్రయ్య జాతిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి తొగరు భాస్కర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, జిల్లా కార్యదర్శి పేరం మల్లయ్య, చింతకాని మండల అధ్యక్షులు దామాల రవి, జిల్లా నాయకులు కరాటే వేణు, ఉల్లోజి రమేష్, జెట్టి నవీన్ బాబు, తురక సురేష్, గండమల్ల సంగయ్య, మేకల రవికుమార్, ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రచార కార్యదర్శి పాగ యోనా తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలి

**-కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు, 4వ రోజు వెదుళ్ళ చెరువు గ్రామంలో కొనసాగుతున్నది. క్యాంపులో భాగంగా గ్రామంలో నిరక్షరాశ్యులు, నిరుద్యోగిత కారణాలపై సర్వే నిర్వహించబడినది యువతకు గల అవకాశాలను తెలుపబడినవి. మధ్యాహ్నం నిర్వహించిన సమీక్ష అనంతరం జరిగిన సమావేశంలో, విద్యార్థులకు గల అవకాశాలు మనల్ని తెలుసుకోగల విషయాలను విద్యార్థి వికాసం





విలువను శ్రీమతి రూపాదేవి వివరించారు. ఈ సమావేశంలో విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాల ను సద్వినియోగం చేయక దుర్వినియోగం వల్ల వచ్చే విభిన్న సమస్యలు అనగా మానసిక, సామాజిక దుష్పరిణామాలను వ్యక్తిత్వ వికాసకులు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు , కార్తికేయ వివరించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ నారాయణరావు అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు కాంపాటి బాబు, కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో వాలంటీర్లు, యువత పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఇల్లంతకుంట సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ దేవరాజ్యం అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని విజయవంతంగా నిర్వర్తించారు. కళాశాల ప్రిన్సిపల్ వాలంటీర్లకు జాతీయ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశ భవిష్యత్తుకు



పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. సమాజ దృక్పథంతో సాంఘిక దురాచారాలను నివారించడంలో ముందుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్, పిఓబి. కుమార్ స్వామి ఎన్ఎస్ఎస్ మోటో అయినా నాట్ మీ బట్ యు మరియు సంస్థ లక్ష్యాలను వాలంటీర్లకు వివరించారు. వాలంటీర్లు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని కళాశాల అభివృద్ధికి, స్థానిక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రోత్సహించబడ్డారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొని దాన్ని విజయవంతం చేశారు.

# వరద తాకిడికి నష్టపోయిన కుటుంబాలకు చేయూత

**-లయన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వారి సహకారంతో ఇటీవల కాలంలో వరద తాకిడికి గురై అన్ని విధాలుగా నష్టపోయినటువంటి కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 13 లక్షల విలువైన నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఇందులో భాగంగా నేడు మండలంలోని నర్మాల గ్రామంలో వరద తాకిడికి గురై నష్టపోయిన 18 కుటుంబాలకు మండల కేంద్రంలోని 8 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి





సుమారు 5000 రూపాయల విలువైన 27 రకాల నిత్యావసర వస్తువులు అందించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండ రాములు, వైస్ డిస్టిక్ గవర్నర్ బద్రేశం, జోన్ చైర్ పర్సన్ కోట సతీష్, పి డి జి అనంతుల శివప్రసాద్, జి ఎల్ టి కోఆర్డినేటర్ ఇనగుర్తి రమేష్, ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, పయ్యావుల రామచంద్రం, కొమిరిశెట్టి తిరుపతి సద్ది లక్ష్మారెడ్డి, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల గ్రామ సంఘాల పుస్తక నిర్వహణ

**-ఏ టి ఆర్ పై శిక్షణ కార్యక్రమం.**

**-ప్రతి ఒక్క సీసీ వివోఏకు పుస్తక నిర్వహణ పై అవగాహన కలిగి ఉండాలి.**

**-చూడ క్లస్టర్ సీబీవో ఆడిటర్ అద్యాల గంగాధర్.**

తెలంగాణ పత్రిక- బోథ్ ఆర్ సి -సెప్టెంబర్ 24:-

స్వయం సహాయక గ్రామ సంఘాలలో నిర్వహిస్తున్న పుస్తకాల నిర్వహణ ఏ టి ఆర్ పై సీసీలకు వివోఏలకు అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని చంద్రోదయ మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఇచ్చోడా క్లస్టర్ సీబీఓ ఆడిటర్ గంగాధర్. సీసీలకు వివోఏలకు పుస్తక నిర్వహణ ఆడిట్ కేటీఆర్ పై శిక్షణ ఇచ్చారు. ఈ





సందర్భంగా ఆడిటర్ గంగాధర్ మాట్లాడుతూ. స్వయం సహాయక సంఘాలలో గ్రామ సంఘాలలో ఉండే పుస్తకాల పేర్ల రకాలను వాటిని ఏ విధంగా వ్రాయాలి అని స్పష్టంగా బోర్డుపై రాసి వివరించారు. ప్రారంభపు నిలువలు ఏ విధంగా రాయాలి అసలు వడ్డీ ఈ విధంగా లెక్కించాలి. తదితర అంశాల పైన స్పష్టంగా వివోఏలకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఏ ఫైనాన్స్ డిపిఎం లంకా సుగంధ మండల సమాఖ్య ఏపీఎం జుమ్మేడి సుజాత సీసీలు అరుణా సుశీల కవిత సరస్వతి రజిత స్వప్న మండలంలోని వివో ఎల్ అందరూ పాల్గొన్నారు.

## బట్టపల్లి గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం



సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) సెప్టెంబర్ 24



ఐసిడిఎస్ ధర్మపురి ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి గ్రామంలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను ప్రదర్శన చేసి తల్లులకు అందులో ఉన్నటువంటి పోషక విలువల గురించి వివరించి చెప్పడం జరిగింది . గర్భిణీలు పోషక విలువలు గల ఆహార పదార్థాలు తీసుకొన్నట్లయితే రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని మరియు ఆరోగ్యవంతమైన శిశువులను జన్మనిస్తారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు సూపర్వైజర్ లత అంగన్వాడీ టీచర్స్ సుజాత, మణి, ప్రేమలత,భూమక్క ,తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలకు అండగా కాంగ్రెస్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ కి చెందిన కుంచపు లక్ష్మి, ఎర్రోళ్ళ ఈశ్వరమ్మ, బి. మల్లేశ్వరి, ఎం. రవికుమార్ ఇటీవల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరంతా గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని సంప్రదించి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ద్వారా సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తుల మేరకు వారికి మొత్తం ?2,10,000 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు బుధవారం కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ –"సిఎంఆర్ఎఫ్ పేదలకు అండగా మారిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషితో బడుగు, బలహీన వర్గాలకు ప్రజాపాలన ద్వారా సహాయం అందుతోంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మహమ్మద్ చాంద్ పాషా, సంజీవ్, రవి గుప్తా, చోటు, నరేంద్ర సింగ్, నాయక్, రఘు గౌడ్, లబ్దిదారులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వలస కూలీ మృతి

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):



అతిగా మద్యం సేవించి ప్రమాదవశాత్తు కాలువలో పడి వలస కూలీ మృతి చెందిన ఘటన బుధవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది.

లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. వినోద్ సహాని (35) అనే వ్యక్తి బ్రతుకుతెరువు కోసం బీహార్ నుండి వలస వచ్చి లోకేశ్వరం మండలంలోని రాజేష్ బాబు తండాలోని పిఎన్ఆర్ రైస్ మిల్లులో గత కొంతకాలంగా కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో తన మునీం గులాబ్ సహానీతో కలిసి పుస్పూర్ లో అతిగా మద్యం సేవించి ఒక్కడే రాజేష్ బాబు తండాకు తిరిగి వస్తున్న క్రమంలో మద్యం మత్తులో ప్రమాదవశాత్తు గడ్డెన్న వాగు కాలువలో పడి మృతి చెందడం జరిగింది. మృతుని యొక్క పెదనాన్న కొడుకు రాజ్ గిర్ సహాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ తెలిపారు.

# బండిని సన్మానించిన కవ్వంపల్లి



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24

చొక్కారావుపల్లి – ఖాజీపూర్ గ్రామాల మధ్య గల మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. బుధవారం ఆయన పార్టీశ్రేణులతో కలిసి కరీంనగర్ లోని కేంద్ర మంత్రి నివాసానికి వెళ్లి బండి సంజయ్ కుమార్ కు శాలువా కప్పి సన్మానించారు. నిధులు మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు చేసిన కృషి శ్లాఘనీయమని బండిని కొనియాడారు. నిధుల మంజూరుతో ఏళ్ల నాటి వంతెన కల సాకారం కానున్నదని ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూరుతో ఆ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. అనంతరం కరీంనగర్ చైతన్యపురిలోని మహాశక్తి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు బండారి రమేశ్,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ని పరామర్శించిన బిలకంటి శేఖర్ రెడ్డి

యాచారం సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక )



యాచారం మండలం ఆంధ్రజ్యోతి దినపత్రిక జర్నలిస్టు కాల పెంటయ్య గత మూడు రోజుల క్రితం ఆఫీసుకు వెళ్లి పనులు పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో బొంగ్లూర్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు అతి వేగంగా వచ్చి వెనుక నుండి ఢీ కొట్టారు.ఈ ప్రమాదంలో గాయపడిన పెంటయ్య ఇబ్రహీంపట్నంలో లిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గాయత్రి విద్యార్థిని ఎంపిక




పెద్దపల్లి,నియోజకవర్గం సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీ రోజున జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎ.సింధు (9వ తరగతి) సత్తా చాటింది.ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ సింధును అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నిఫా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కోలగని శ్రీనివాస్ కు అవార్డు

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24:




ఢిల్లీలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్ట్స్ అండ్ ఆక్టివిటీస్ ( నిఫా) సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఒకటో డివిజన్, తీగల గుట్టపల్లి తాజా మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రటరీ కోలగని శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం లో వివిధ జిల్లాలలో నుండి అధిక సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గాను నిఫా తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కోలగాని శ్రీనివాస్ కి అవార్డు దక్కింది..ఈ సందర్భంగా కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ఒకరికి జీవితాన్ని ప్రసాదిస్తుందనే భావనతో అనేక జిల్లాల్లో రక్తదాన శిబిరాలను అత్యధికంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఓ మహత్తర కార్యక్రమమని , అలాంటి కార్యక్రమాల్లో తాను భాగస్వామ్యం కావడం , ఈ సేవకు అవార్డు దక్కడం సంతోషంగా ఉందన్నారు.

# శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదానం

-సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ దేవి ఆకలిదప్పులను దూరం చేస్తుంది .
-అన్నపూర్ణాదేవి ఆహార దేవత
-ఉత్సవ కమిటి నిర్వాహకులు వెంకీస్వామి చౌదరి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడోవ రోజు కనకదుర్గమ్మ శ్రీ అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది . తోలుతూ శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉత్సవ కమిటి నిర్వాహకులు వెంకీస్వామి చౌదరి మాట్లాడుతూ శరన్నవరాత్రి మూడో రోజైన ఆశ్వయుజ శుద్ధ తృతీయ రోజు అన్నపూర్ణ అలంకారం వేస్తారు . అన్నపూర్ణాదేవిని ఆహార దేవతగా పూజిస్తారు . ఈ అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనం దారిద్ర్యాన్ని దూరం చేస్తుంది . సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ ఆకలిదప్పులను దూరం చేస్తుంది . సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్షపెట్టిన అన్నపూర్ణను దర్శించుకుంటే ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది . జీవుల ఆకలి తీర్చడాన్ని మించినది ఇంకే లేదని చెప్పడమే ఈ అలంకారం వెనుకున్న పరమార్థం . ఈ రూపాన్ని అర్చిస్తే బుద్ధివికాసం , సమయస్ఫూర్తి , బుద్ధి కుశలత సొంతమవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కొట్టి మంగయ్య , జయమ్మ , సతీష్ , రజిని , కృష్ణ నాయక్ , రాంబాయి , ములకలపెల్లి విజయ్ , ఉమా , నవీన్ సాయి , శ్రీను స్వామి చౌదరి తదితరులు పాల్గొన్నారు .

# కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సన్నాహక చర్యలు

-పద్మశాలీల ఆధ్వర్యంలో సమావేశం

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక )



తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తన పదవిని యావదాస్తిని తృణప్రాయంగా వదిలివేసి రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఉద్యమించిన ఉద్యమ కెరటం కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా నడి బొడ్డున ఏర్పాటు చేసేందుకు పద్మశాలీలు సన్నాహక ఏర్పాట్లను చేపట్టారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, మున్సిపల్ పరిధిలోని సుల్తానాబాద్ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో పద్మశాలీల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. పద్మశాలీల ముద్దుబిడ్డ దాసరి ఉష ఆధ్వర్యంలో ఈ నెల 27న కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో కొండ లక్ష్మణ్ బాపూజీ నిలువెత్తు కాంసా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు దాసరి ఉష ముందుకు రావడంతో జిల్లాలోని పద్మశాలీలందరూ ఐక్యంగా సమావేశమై విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఉద్యమ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ నీ ప్రతి పద్మశాలి ఆదర్శంగా తీసుకోవాలని లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పద్మశాలీలు తీర్మానించారు జిల్లాలోని అన్ని గ్రామాల పద్మశాలీలు ఈనెల 27న పెద్దపల్లి లో నిర్వహించే భూమి పూజకు హాజరుకావాలని కనీ విని ఎరుగని రీతిలో పద్మశాలీలు హాజరై ఐక్యతను చాటి కొండా లక్ష్మణ్ ఆశయంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నేతలు పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు పెగడ చందు, పద్మశాలి సంఘం నేతలు పెగడ పరశురాములు, ఆడెపు అంబదాస్, కొండ సత్యనారాయణ, తుమ్మ రాజ్ కుమార్, ఎల్లే శివ, తిరుమల్ దాస్, చిరంజీవి, నందయ్య, మురళి, శ్రీనివాస్, ఎల్లే మహేందర్, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24:



గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి-ఖాజీపూర్ గ్రామాల మధ్యగల మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.77 కోట్ల రూపాయలు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతగా ఆయన చిత్రపటానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఎల్ ఎం డీ కాలనీలోని ప్రజాభవన్ లో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చొక్కారావుపల్లి-ఖాజీపూర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై వంతెన నిర్మాణం కోసం చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న గన్నేరువరం మండల వాసుల కోరిక కేంద్రం నిధులు మంజూరుతో ఎట్టకేలకు తీరనున్నదన్నారు. వంతెన నిర్మాణానికి సంబంధించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడమే కాకుండా నిదుల మంజూరు కోసం సంబంధితశాఖ మంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు సంప్రదించారన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించడానికి గట్టి కృషి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. బండి సంజయ్ కుమార్, రేవంత్ రెడ్డి ల కృషి వల్లనే వంతెన నిర్మాణానికి కేంద్రం 77 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని పేర్కొంటూ వారిద్దరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డితోపాటు చొక్కారావుపేట గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక వసతులే నిజమైన అభివృద్ధి : ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, సంజయ్ పురి కాలనీలలో దాదాపు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, "ప్రజలకు మౌలిక వసతులు అందించడమే నిజమైన అభివృద్ధి అని. గత పదకొండేళ్లలో జగద్గిరిగుట్ట డివిజన్ సహా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు బస్తీల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా అన్ని ప్రాంతాల్లో మరింత అభివృద్ధి పనులు చేపడతాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, బ్రహ్మానంద చారి, శశిధర్, సాజిద్, బండ మహేందర్, నాగరాజు, ప్రభాకర్, మైమూద్, విఘ్నేష్, సంతోష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిక్ నగర్‌లో నవరాత్రుల ఘనోత్సవం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సిద్దిక్ నగర్ గ్రామంలో నవరాత్రుల ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామమంతా పండుగ వాతావరణంలో అలరారుతుండగా, భక్తుల జయజయధ్వానాలతో అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం వాస్తవ్యులు నలబోలు జనార్దన్ రెడ్డి, వారి ధర్మపత్ని సూర్యకళ, కుమారుడు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ధర్మపత్ని సౌమ్య అమ్మవారి విగ్రహాన్ని దాతలుగా సమర్పించడం విశేషంగా మారింది. ఈ దాతృత్వం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. గ్రామమంతా "జై దుర్గా జై జై దుర్గ" నినాదాలతో మారుమ్రోగింది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తులతో, పూల బతుకమ్మలతో ఆలయ ప్రాంగణం సందడి చేశారు. యువతులు పాటలు, నృత్యాలతో భక్తి తరంగాలను పెంచారు. బజరంగ్‌దళ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐకమత్యానికి ప్రతీకలు. అమ్మవారి విగ్రహ దానం చేసిన నలబోలు కుటుంబం సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి. వారి కుటుంబం పైన అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో నలబోలు జనార్దన్ రెడ్డి, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బీరెల్లి జానకి రెడ్డి, శీలం పుల్లారెడ్డి, శీలం వెంకటరెడ్డి బజరంగ్‌దళ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామమంతా ఉత్సవ శోభతో కళకళలాడగా, నవరాత్రులు ఐకమత్యం, సద్వర్తన, భక్తి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలిచాయి.

# ఆరోగ్య నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్ ప్రారంభం

-కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సింహపూరి కాలనీ విజయచౌక్ వద్ద ఆరోగ్య నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్ ను కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవనశైలిలో ప్రజలు తీసుకునే ఆహార పదార్థాలు రసాయనాలతో కలిసిపోవడంతో అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. సహజ ఆహార పదార్థాల వినియోగం పెరగడం ద్వారా మాత్రమే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని అన్నారు. ఈ తరహా నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్లు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు రామ్‌కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్‌రావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ రామ్ చందర్ రావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా డైరీతో మహిళా పాడి రైతులకు ఒక వరం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





మధిర నియోజకవర్గంలోని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కలల ప్రాజెక్ట్ అయిన ఇందిరా మహిళా డైరీ మండలాల్లో ఉన్నటువంటి పశుసంపద పాల సేకరణ స్వయం సహాయక సంఘ సభ్యులు భాగస్వామ్యం పాలసీతలీకరణ కేంద్రాల ఏర్పాటు ఐఎండి ప్లాంట్ నిర్మించబోయే స్థలాన్ని మొదలగు వాటన్నింటిపై నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ నుండి నేషనల్ రీసోర్స్ పర్సన్స్ డాక్టర్ జయవర్ధన్, సీజో మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్ గ్రామాల్లో పర్యటించి మహిళా పాడి రైతులతో సమావేశాలు నిర్వహించి మహిళా పాడి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. సెర్ఫ్ నుండి ప్రాజెక్టు మేనేజర్ డా. సతీష్, ఎడిషనల్ డిఆర్డిఓ జయశ్రీ, డిపిఎం శ్రీనివాస్, ఇందిరా మహిళ డైరీ ఏపీవో డాక్టర్ బి. నరసింహ, ఇందిరా మహిళా డైరీ ఏపిఎం జే. లక్ష్మణరావు, ఫామ్ అండ్ లోకల్ ఏపిఎమ్స్ ఎం శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు డైరీ సిసిలు సెర్ఫ్ సిబ్బంది, వివోఏ లు, ఐఎండి కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులో కల్తీ లేదు

-జిల్లా సివిల్ సప్లై అధి కారి నిత్యానందం



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట. సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లిలో ఉన్న హిందుస్థాన్ పెట్రోల్ లిమిటెడ్ బంకులో గత రెండు, మూడు, రోజుల నుండి పెట్రోల్ లో నీళ్లు కలుస్తున్నాయని వాహనదారులు పెట్రోల్ బంకులోని సిబ్బందితో వాగిద్వాదం చేసుకుంటున్నారు. కాగా దీంతో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానందం పెట్రోల్ బంకును డెన్సెట్ ద్వారా బుధవారం పరిశీలించారు. పెట్రోల్లో నీటి చుక్కలు గానీ, తూనికల కొలతలు తప్పుకావన్నా పెట్రోల్ బంకు చుట్టూ చెట్లు లేవని, బాత్రూంలో మినరల్ వాటర్, అందించేందుకు కృషి చేయాలని పెట్రోల్ పంప్ యజమాని సత్యనారాయణ, మేనేజర్ ఇజ్రాయిల్, బుర్రప రాజు, తదితరులు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్. చెక్కుల పంపిణీ

-అందజేసిన మాజీ గూడూరు సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ కృషితో, సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించుకొని, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో, మర్రిమిట్ట గ్రామానికి చెందిన గుండమల్ల వెంకన్న కు సీఎంఆర్ఎఫ్. నిధుల నుండి 49000 వెయ్యిల రూపాయల చెక్కును అందచేసిన, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వారితోపాటు జిల్లా నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, గూడూరు మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, యువ నాయకులు భరత్, లింగ నాయక్, నూనావత్ శీను, తదితరులు పాల్గొన్నారు.

# "వెలగని దీపాలు... తొలగని అంధకారం!

సదాశివనగర్, సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం వజ్జెపల్లి గ్రామంలో శివాజీ,ఐలమ్మ విగ్రహాల వద్ద హైమస్ లైట్ వెలుగకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.గ్రామంలోని ప్రధాన కూడలి దగ్గర బల్బులు లేక రాత్రిపూట చీకట్లో నడవాల్సి వస్తోంది దీంతో చీకటి పడిందంటే ప్రజలు బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది.ఒక పక్క చీకటి మరో పక్క బతుకమ్మ వేడుకలను చేసుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి బల్బులు వెలిగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ' సమైక్య సంఘాల అభివృద్ధికి కృషి '



సదాశివనగర్, సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక):

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం కోసం కృషి చేస్తున్నామని డిఎంజి రామచందర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు బాలంబాయి ఆధ్వర్యంలో విఓఏలకు పుస్తక నిర్వహణపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేయడం కోసం తమ కృషి చేయడం జరుగుతుందన్నారు.బ్యాంకులు ఇస్తున్న శ్రీనిధి రుణాలను మహిళా సంఘాలు గ్రామాలలో సద్వినియోగం చేసుకుని..ప్రతి నెలనెల సక్రమంగా డబ్బులను బ్యాంకులలో వీవోఏ లీడర్లు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు ఆంజగౌడ్,ప్రతాప్,భూమయ్య,ఆంజనేయులు,నరేందర్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతి సిబ్బందికి దుస్తులు పంపిణీ



యాచారం సెప్టెంబర్ 24 ( తెలంగాణ పత్రిక):-

నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని,దసరా పండుగ సందర్భంగా గ్రామ పంచాయతి సిబ్బందికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి,మాజి ఎంపీపీ కొప్పు సుకన్య బాష దంపతులు దుస్తులు పంపిణి చేశారు.కొన్ని సంవత్సరాలనుండి గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా సందర్భంగా కొత్త బట్టలు ఇస్తున్న సందర్భంగా నరేంద్ర మోడీ పుట్టినరోజు నుండి చేస్తున్న వివిధ కార్యక్రమలలో భాగంగా దసరా సందర్భంగా యాచారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కొత్త బట్టలు ఇచ్చి ముందుస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.మీ వల్లనే గ్రామ పరిసరాల శుభ్రంగా ఉన్నాయని మీకు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్,మాజి ఉపసర్పంచ్ గొల్లపల్లి లలితా జంగయ్య గౌడ్,మాజి వార్డ్ సభ్యులు బూతరాజు నాగరాజు,బిజెపి సీనియర్ నాయకులు నారిమల్ల రమేష్,పాండు చారీ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ సెప్టెంబర్24

పెబ్బేరు ప్రాజెక్టు చిన్నంబావి మండలంలో కొప్పునూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నదఏసీపీడీవో ఝాన్సి మాట్లాడుతూ స్థానికంగా దొరికే అందుబాటులో వున్న ఆహారం వల్ల చాలా పోషకాలు పొందవచ్చు అని వివరించారు. అన్నప్రాసన చేసారు. హ్యాండ్ వాష్,పోషకాలు గల ఆహారం తీసుకోవాలి అని, ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్, కాల్షియం అందుతాయి,పండ్లు పాలు, గ్రుడ్డు రోజు తీసుకోవాలని , పరిశుభ్రతను పాటించడం ద్వారా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆసియా, అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను,ఎల్.మణెమ్మ,డి మణెమ్మ,లక్ష్మీ ,ఆశా వర్కర్లు,గర్భిణీ మహిళలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పడవపై డాక్టర్ వెళ్తేనే ప్రాణాలు నిలిచేది





తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24

ఉద్యోగం చేసే వారిలో వృత్తి పట్ల అంకితా భావంతో విధులు నిర్వహించే వారిని మనం అరుదుగా చూస్తుంటాం. అలాంటి వారిలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి వైద్య అధికారి ప్రణీత్ కుమార్ ఒకరు. దొడ్ల వద్ద పడవపై జంపన్న వాగు దాటి 2 కి.మీ నడిచే కొండాయి, మల్యాల, గోవిందరాజు కాలనీ ప్రజలకు ఆయన వైద్య సేవలు అందిస్తున్నారు. 2 నెలలుగా వాగు దాటి సుమారు 18 క్యాంపులు నిర్వహించారు.

# మైనారిటీలకు రెండు కొత్త సంక్షేమ పథకాలు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక



తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రారంభించింది. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మైనారిటీ సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ జమాల్ పథకాల వివరాలను వివరించారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన , రేవంతన్నా సహారా పథకాలు కొన్ని రోజుల క్రితం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ పథకాల ద్వారా మైనారిటీల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఆర్థిక భరోసా కల్పిస్తాయని వారు తెలిపారు.దరఖాస్తులు 19 సెప్టెంబర్ 2025 నుండి 06 అక్టోబర్ 2025 వరకు టి జి ఓ బి ఎం ఎం ఎస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చేసుకోవాలని తెలిపారు.మొహ్మద్ సలావుద్దీన్, మాట్లాడుతూ ఈ పథకాల ద్వారా మైనారిటీలు కుటుంబాభివృద్ధి, స్వయం ఉపాధి, మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## ఘనంగా రంగరాయ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:**




నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దండుగుల స్వామి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దండుగుల స్వామి తో పాటు అరికపూడి ముత్యాలు, సాంబశివరెడ్డి, జస్వంత్, మహమ్మద్, చెన్న కేశవ్, నాయకులు హరి కృష్ణ, షకీల్, తిరుపతి, రమేష్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొని రంగరాయ ప్రసాద్ ను శుభాకాంక్షలతో ఘనంగా సత్కరించారు.జన్మదిన వేడుకలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దేశీదారు తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

-ఎక్సైజ్ సీఐ విజేందర్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 24 :-**

ఆదిలాబాద్ జిల్లాలో దసరా సందర్భంగా నిర్వహించి నా స్పెషల్ డ్రైవ్లో భాగంగా బుధవారం రోజునా దేశీదారు తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. జైనథ్ మండలం లోని పెండల్వాడ వాగువద్ద ఎన్ఫోర్స్మెంట్,ఎక్సైజ్ అధికారులు కలసి నిర్వహించినా స్పెషల్ డ్రైవ్లో . మహారాష్ట్ర నుండి అక్రమ దేశీదారు తరలిస్తుండగా పెండల్వాడకు చెందిన లాండే రమేష్, టాప్రే వినోద్,పి గజానన్లను పట్టుకొని రూ.30వేల విలువగల దేశీదారు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన రాజూరా విద్యార్థిని

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 24 (తెలంగాణపత్రిక):**



లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామానికి చెందిన ఏరోళ్ల ముత్యం(ఉపాధ్యాయుడు ఎస్ఏ బయాలజీ)విజయ దంపతుల తృతీయ కుమార్తె ఏరోళ్ల శ్రీనిధి నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కామారెడ్డి లోని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీనిధి మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే తాను ఈ విజయం సాధించానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదవటంతో ఎంబిబిఎస్ లో సీటు రావడంపట్ల సంతోషంగా ఉందన్నారు. తమ కూతురికి ఎంబీబీఎస్లో సీటు రావడంతో తల్లిదండ్రులు స్వీట్లు తినిపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థిని శ్రీనిధికి తోటి స్నేహితులు, గ్రామస్తులు అభినందిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా వైద్య వృత్తిలో ఉన్నత శిఖరాలకు చేరి తల్లిదండ్రులకు,గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## పాస్ పోర్ట్ పోయినది

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,సెప్టెంబర్ 24,( తెలంగాణ పత్రిక)**





అందరికీ తెలియజేయునది ఏమనగా నా పేరు పాశం ప్రియాంక నా తండ్రి పేరు పాశం సత్యనారాయణ యాదవ్ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నివాసిని విషయం నాయొక్క పాస్ పోర్ట్ 24-09-2025 నాడు నేను యూకే దేశానికి వెళ్ళుటకు లింగంపల్లి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు ప్రయాణించి ఎయిర్ పోర్ట్ లో అ దేశానికి సంబందించిన కరెన్సీని మార్చుకునే క్రమంలో ఎయిర్ పోర్ట్ ఎంటర్ చెకింగ్ లో పాస్ పోర్ట్ చూపించాల్సిన సమయంలో నా హ్యాండ్ బ్యాగ్ లో చూడగా కనిపించలేదు అది ఎక్కడో పడిపోయినది నాయొక్క పోయిన పాస్ పోర్ట్ నంబర్ బి7242475 గల పాస్ పోర్ట్ ఎవరికైనా దోరికితే నాకు నా యొక్క ఫోన్ నంబర్. 9866935389 కు గాని మీకు అందుబాటులో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని అందివ్వగలరని కోరుతున్నాను..

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

**-మొదటిపేజీ తరువాయి:** బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్కుమార్ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

# గంభీరావుపేట బ్రిడ్జి పనుల నిర్లక్ష్యంకు కారకులు ఎవరు

**-స్వలాభం కోసం పాతబ్రిడ్జిని కూల్చి సలాక మింగారు**

**-మండల ప్రజల రవాణా బాధలు వర్ణింప తరమా**

**-మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ...**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబరు 24**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గంభీరావుపేట గ్రామాల మధ్యన మానేరు వాగు పరిశీలించి గతంలో పాత బ్రిడ్జిని కూల్చి నూతన బ్రిడ్జి పనులను ప్రారంభించినప్పటికీ తాత్కాలికంగా పోసిన మట్టి రోడ్డు మానేరు వాగు ఉధృతికి కొట్టుకపోయి సిద్దిపేట కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయి మండల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం వాగును పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, అధికారులకు తెలిపి వెంటనే ఆ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రద్దుచేసి కొత్తవారికి ఇచ్చి త్వరగా పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఇట్టి విషయంపై ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలసి బ్రిడ్జి నిర్మాణ సమస్య గురించి వివరించినట్లు దానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 ఏళ్ల క్రితం ఈ ప్రాంతం బిడ్డ పాటి రాజం హయాంలో లో లెవెల్ బ్రిడ్జి వేసి ఈ ప్రాంత ప్రజలకు రాకపోకలు కొనసాగేల చూశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హై లెవెల్ బ్రిడ్జి కోసం పాత బ్రిడ్జిని కూల్చి మూడేళ్లుగా బ్రిడ్జి పనులు ప్రారంభించినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం పనులను నత్తనడకన చేపడుతూ నిర్లక్ష్యం వహించాడు అట్టి కాంట్రాక్టర్ అగ్రిమెంటు రద్దుచేసి కొత్తవారికి ఇచ్చి బ్రిడ్జి పనులు త్వరగతిను చేపట్టి తాత్కాలికంగా మట్టిరోడు వేయించాలని ఈ ప్రాంత ప్రజల రాకపోకలు కొనసాగేలా అధికారులు చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్ వీర్ వేషాల వెంకటి అక్కపెల్లి బాలయ్య. పిట్ల వెంకన్న. మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి క్రమంగా బలపడుతోంది

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

## ఎరువుల సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే..

**-మొదటిపేజీ తరువాయి:** స్వయం ఉపాధి కోసం ఇప్పటికే రూ.27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణం అందజేశామని తెలిపారు. శిధిలావస్థకు చేరిన రాష్ట్రంలోని పది మహిళా ప్రాంగణాలను మళ్లీ శిక్షణకు సిద్ధం చేసి రూ.10 కోట్లు కేటాయించామని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కలెక్టర్, పోలీస్ కమిషనర్ను మంత్రి అభినందించారు. అభివృద్ధికి సలహా లు ఇవ్వాలని సూచించారు.మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలిః మహిళా కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి మహిళా ప్రాంగణాల ద్వారా ఒకే తరహా శిక్షణలు కాకుండా మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో విభిన్న రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని రాష్ట్ర మహిళా కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి అన్నారు. ప్రాంగణాల శిక్షణ ద్వారా ఎక్కువ మంది మహిళలు స్వయం ఉపాధి సాధించడమే లక్ష్యమని తెలిపారు .మహిళలు ఉన్నతంగా ముందుకుః మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ల శారద ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాల ద్వారా మహిళలు ఉన్నతంగా ముందుకు వెళుతున్నారని మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలను పూర్తిగా నివారించాలని అన్నారు. తెలంగాణను జీరో క్రైమ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. ప్రతి మహిళ స్వయంసమృ ద్ధి సాధించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం అందిస్తున్న వివిధ శిక్షణలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ముఖ్యమంత్రి ఉసంకల్పంతో ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## లద్దాఖ్కు రాష్ట్ర హోదా డిమాండ్

**-మొదటిపేజీ తరువాయి:** ఈ క్రమంలోనే లేహ్ నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేహ్లో చోటు-చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ కు రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్తో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్చుక్ 15 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను విరమించారు. రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ లెహ్ నగరంలో పెద్ద ఎత్తున ఆందోళనకారులు బుధవారంనాడు రోడ్లపైకి వచ్చారు. పోలీసులతో ఘర్షణకు దిగడం, రాళ్లురువ్వడం, సీఆర్పీఎఫ్ వాహనంతో పాటు- బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టడం వంటి హింసాత్మక చర్యలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఈ నేపథ్యంలో ఉద్యమం హింసాత్మక రూపు దాల్చడంతో తన నిరాహార దీక్షను విరమిస్తున్నట్టు- సోనం వాంగ్చుగ్ ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్లో వీడియో పోస్ట్ చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అపరిచిత వ్యక్తులు కనిపిస్తే చెప్పండి

-వలస వచ్చిన వారు హుందాతనంగా వ్యవహరిస్తారు జాగ్రత్త.
-యువత మాదకద్రవ్యాలను అలవాటు చేసుకోవద్దు.
-డీఎస్పీ రవీందర్ రెడ్డి.

మణుగూరు సెప్టెంబర్ 24, తెలంగాణ పత్రిక.




కాంట్రాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం అంటే పోలీస్ లు ప్రజల రక్షణ కొరకు 24 గంటలు కంటికి రెప్పలా కాపాడుతూ వారి క్షేమం కోరే వ్యక్తులుగా వారితో మమేకం అవడం అని మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి బుధవారం పైలెట్ కాలనీలో అక్కడి ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ .. పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరులో రకరకాల వ్యక్తులు వలసి వస్తుంటారు, వెళుతూ ఉంటారు అయితే ఇలాంటి అపరిచిత వ్యక్తులు వచ్చి ఇక్కడే ఉండడం కోసం నివాసాలు అద్దెకు తీసుకుంటారు, అయితే యజమానులు మాత్రం ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ఎక్కడినుండో వలస వచ్చే వారు మన చుట్టుపక్కల అంటూ మనకంటే హుందాగా కనిపిస్తూ మనల్ని మోసం చేసే విధంగా మాటలు కలుపుతూ మాయం చేసి, వారికి కావాల్సింది చేజిక్కించుకొని మోసం చేస్తారని తెలిపారు. అదేవిధంగా కొత్తగా వచ్చిన వారి నడవడికలో అనుమానం వచ్చిన, మీ ప్రాంతంలో అనుమానాస్పదమైన వ్యక్తులు తారసపడినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే స్థానికంగా కొంతమంది యువకులు మద్యం, గంజాయి కు బానిసలుగా తయారై తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తు తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చదువులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# దుర్గా నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం

-బండారు కవిత అమరేందర్ రెడ్డి

కోదాడ : సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)




శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం పట్టణ పరిధిలోని నయా నగర్ నందు సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవితా,అమరేందర్ రెడ్డి దుర్గా మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవితా అమరేందర్ రెడ్డి అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. సర్వేజనా ఫౌండేషన్ ద్వారా ఆధ్యాత్మిక సామాజిక విద్యాసంబంధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు దుర్గామాతకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు పూజా కార్యక్రమాల్లో రామినేని శ్రీనివాసరావు దంపతులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, నయా నగర్ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలు మండల పాఠశాలలో జరుగుతున్న సివిల్ వర్క్

-తనిఖీలునిర్వహించిన అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ ) సౌరబ్ శర్మ.

మణుగూరు సెప్టెంబర్ 24, తెలంగాణ పత్రిక.




బుధవారం పలు మండలాలలో జరుగుతున్న సివిల్ వర్క్ విధానాన్ని పరిశీలించేందుకు విచ్చేసిన అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సౌరబ్ శర్మ మణుగూరు, మండల కార్యాలయం వెనుక ఉన్న నూతన భవిత నిర్మాణాలు, దివ్యాంగుల నూతన మరుగుదొడ్ల నిర్మాణం, భవిత కేంద్రాల మరమ్మత్తులు, కేజీబీవీ లలో మరమ్మత్తులు, పీఎం, ఎస్ హెచ్ ఆర్ ఐ లలో లేబోరేటరీల నిర్మాణం వంటి పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. అదేవిధంగా సివిల్ వర్క్ పనులు నాణ్యంగా ఉండాలని, ఎస్టిమేషన్ కు, డిజైన్ కు అనుగుణంగా నిర్మాణాలు ఉండాలని ఇంజనీర్ లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, డి ఈ నాగేశ్వర చారి, ఏ ఈ సత్య శ్రీనివాస్, మండల విద్యాధికారులు, వీరాస్వామి, నాగయ్య, ఐ ఇ ఆర్.పి లు జాన్సీ, నాగశ్రీ, అంబికా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కత్తెరసాలకు ఓయూ నుంచి డాక్టరేట్

సెప్టెంబర్ 24, తెలంగాణ పత్రిక.



ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగము నుంచి డాక్టర్ రామ్ షెఫర్డ్ పర్యవేక్షణలో " నాలెడ్జ్ అండ్ ప్లాన్స్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ : ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ కన్జర్వేటివ్ అండ్ ఇంటెన్సివ్ ఫార్మర్స్ ఆఫ్ కొమరం భీం ఆసిఫాబాద్ డిస్ట్రిక్ట్ " అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను శ్రీనివాస్ కత్తెరసాలకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం 'తలోడి' గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన కత్తెరసాల దేవయ్య, దేవమ్మల కుమారుడు శ్రీనివాస్. నేడు వ్యవసాయ రంగంలో ఆధునిక పోకడలు, రసాయనిక ఎరువులు, మందులు వాడటం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు ప్రకృతి ఏ విధంగా నష్టపోతుంది... దీంతో ఆహార భద్రతకు ఏర్పడబోయే ప్రమాదం గురించి తన పరిశోధన ద్వారా శ్రీనివాస్ కత్తెరసాల వివరించడం జరిగింది. తన పరిశోధనను ఆధారం చేసుకుని 9 పరిశోధన పత్రాలను( రీసెర్చ్ ఆర్టికల్స్) జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాతి చెందిన స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్, క్యాబి(CABI), అగ్రికోలా, సార్క్(SAARC) వంటి Indexed జర్నల్సులలో ప్రచురించడం జరిగింది. ఒక పీహెచ్డీ సిద్ధాంత గ్రంధాన్ని బేస్ చేసుకుని 9 రీసెర్చ్ పేపర్లను పబ్లిష్ చేయడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, వ్యాపారులు సాగు భూమిని కాపాడుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పరిశోధకులు కత్తెరసాల శ్రీనివాస్ చెబుతున్నారు. సాగు భూమిని కాపాడుకుంటేనే రేపటి మానవ మనుగడ ఉంటుందని లేకపోతే ప్రకృతి ప్రకోపానికి మానవజాతి అంతరించకపోక తప్పదని చెబుతున్నారు. తన పరిశోధనకు సహకరించిన రీసెర్చ్ గైడ్ డాక్టర్ బీనవేణి రామ్ షఫర్డ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతకింది పరంధాములు, ఫెలోషిప్ అందించిన యు జి సి, ఉస్మానియా యూనివర్సిటీలకు శ్రీనివాస్ కత్తెరసాల కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్యంపేట పరిధిలో అమ్మ చాయ్ క్యాంటీన్ ప్రారంభం

కామారెడ్డి, సెప్టెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామ పరిధిలో అమ్మ చాయ్ క్యాంటీన్ జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ దోమకొండ ఎస్సై స్రవంతిలు బుధవారం ప్రారంభించారు దోమకొండ నుండి కామారెడ్డి వెళ్లే వాహన పిల్లలకు అమ్మ చాయ్ అందరికీ అందుబాటులో ఉంటుంది అందిస్తామని క్యాంటీన్ యజమాని రమణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో దోమకొండ ముత్యంపేట సింగిల్ విండో చైర్మన్లు పండ్యాల నాగరాజు రెడ్డి తిరుపతి గౌడ్ గొట్టిముట్ల మాజీ ఎంపీటీసీ ముదాం గంగయ్య నాయకులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పాలిటెక్నిక్ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 24:




పెబ్బేరు పట్టణ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో బతుకమ్మ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ అంటేనే తెలంగాణ సంస్కృతికి ప్రతీక పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి నృత్యాలు చేస్తూ, ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు తెలంగాణలో ఆడపడుచుల పెద్ద పండుగ అంటే బతుకమ్మ, అడ్డవాళ్లు అందరు కలిసి బొడంబలాతో తెలంగాణ జానపద పాటలతో అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ బతుమ్మ. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో గ్రామ పాలన కార్యాలయంప్రారంభం

భిక్నూర్, సెప్టెంబర్ 24 ( తెలంగాణ పత్రిక )



బిక్కనూర్, మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో తహసిల్దార్ సునీత ఆర్ ఐ, బాలయ్య, గ్రామ పాలన కార్యాలయం ప్రారంభించారు. గ్రామపాలన అధికారులను ఇటీవలె ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, గ్రామ పాలనాధికారి అశోక్, పెద్ద మల్లారెడ్డి రేషన్ డీలర్లు , ఇటిక్యాల సురేందర్ రెడ్డి, గట్టికే శ్రీనివాస్, మామిడి రాజు, మాజీ వార్డ్ మెంబర్, దుర్గయ్య, ఎమ్మార్వో సునీత , ఆర్ ఐ బాలయ్య కు పాలన అధికారి అశోక్ శాలువాతో సత్కరించారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ. ప్రభుత్వ విప్ ఐలయ్య:



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో నాలుగో వార్డ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భాగంగా బుధవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని దానితోపాటు 200 ఇండ్లు అదనంగా ఇచ్చిందని ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండ్లు వచ్చిన ప్రతి ఒక్కరూ నిర్మాణంలో ముందుండాలన్నారు. ముందుగా ఎవరు అయితే వార్డులో ఇల్లు కట్టి ఇండ్లలోకి పోతారో వారికి గొర్రె పొడెల్ పట్టు బట్టలు పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఎజాస్, ఎగిడి శ్రీశైలం,ముదిగొండ శ్రీకాంత్, నీలం వెంకటస్వామి, చింతకింది మురళి, మల్లెల శ్రీకాంత్, కూల నర్సింలు, అంగిడి ఆంజనేయులు, బంద్రు జాంగిర్, వట్టిపల్లి శ్రీనివాస్, కుల సిద్ధులు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## వరుడు షాపింగ్ మాల్ ని శ్రీమతి నాయిని నీలిమా రెడ్డిముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24



ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి వద్ద నూతనంగ ఎర్పాటు చేసిన వరుడు షాపింగ్ మాల్ ని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి శ్రీమతి నాయిని నీలిమా రెడ్డిముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగ వరుడు షాపింగ్ మాల్ నిర్వహకులు బోగ కైలాసంఅభినందించారు,అంతకుముందు షాప్ నిర్వహకులు శ్రీమతి నాయిని నీలిమా రెడ్డి పూల బోకెతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు షాప్ నిర్వహకులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## అంగన్వాడి కేంద్రంలో కాలం చెల్లిన నాసిరక తిను బండరాలు

వాంకిడి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామ అంగన్వాడి కేంద్రంలో కాలం చెల్లిన నాసిరక తిను బండరాలను అంగన్వాడి టీచర్ పంపిణీ చేశారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో చిన్నారుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే ఘటనగా మారిందని, అంగన్వాడి కేంద్రంలో ఉన్న భద్రతా ప్రమాణాలు, నిల్వ విధానాలపై ప్రత్యేక నిఘా అవసరమని, సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా మత్స్య సహకార సంఘ సభ్యులు చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోని అన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులకు , కార్యదర్శులకు మరియు అధ్యక్షులు , జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు తెలియజేయునది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “బతుకమ్మ పండుగ సంబరాలు” తేది : 21-09-2025 నుండి 30-09-2025 వరకు ప్రతి గ్రామములో నిర్వహిస్తున్నందున మీరు మీ సభ్యులు బతుకమ్మ వదిలే చెరువుల వద్ద బతుకమ్మ ఆడే మహిళలకు పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరుగకుండా స్థానిక చెరువుల వద్ద ప్రతి రోజు సాయంత్రం ప్రతి సంఘానికి 5 లేదా 10 మంది స్థానిక గ్రామ కార్యదర్శితో సమన్వయం చేసుకొని మహిళలు ఆడే బతుకమ్మ పండుగని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విలువైన వస్తువులను ఇంట్లో ఉంచుకోవద్దు

-యాలాద్రి సీఐ

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :



విలువైన వస్తువులను బంగారం డబ్బులు ఇంట్లో ఉంచుకోవద్దని బ్యాంకుల్లో లాకర్లలో పెట్టి దొంగల బారి నుండి రక్షణ పొందాలని ఆలేరు సీఐ యాలాద్రి అన్నారు. బుధవారం నాడు ఆలేరు పట్టణంలోని బృందావన కాలనీలో ఇంటి యజమానులోని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బంగారం ధర విపరీతంగా పెరిగిందని దొంగతనాలు అక్కడక్కడ జరుగుతున్నాయి. ముందు జాగ్రత్త మేలని పేర్కొన్నారు బృందావన్ కాలనీ కూడా జరిగే అవకాశాలు ఉన్నందున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కాలనీవాసులు అందరూ కలిసి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకుంటే మంచిదని అభిప్రాయపడ్డారు. కాలనీలో కొత్తవారు తిరిగినప్పుడు ప్రశ్నించాలని అన్నారు అనుమానం వస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కాల్ చేయాలని చెప్పారు దసరా పండుగ రావడంతో ఇండ్లకు తాళాలు వేసి ఇతర గ్రామాలకు వెళ్లడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. ఇంట్లో ఎప్పుడూ ఒకరు ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు వీరితోపాటు ఎస్సై వినోద్ కుమార్ కానిస్టేబుళ్లు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం వార్షికోత్సవ సమావేశం

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:




మండల కేంద్రంలో బుధవారం చేనేత సహకార సంఘం 32వ సాధారణ మహాసభ సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేనేత సహకార, జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు ఎ.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు అందవలసిన లబ్ధిలను తక్షణమే అందిస్తామని చేనేత కార్మికులకు ఇన్సూరెన్స్ 18 సంవత్సరాలు నుండి 54 సం.వరకే గతంలో ఉండేది ప్రస్తుత ప్రభుత్వం అధిక సంఖ్యలో చేనేత కార్మికులు ఉన్నారని ప్రతి ఒక్కరికి వయసు మీరిన వృద్ధులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది అని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉత్తమ సంఘాలలో గుండాల సంఘం ఒకటని సంఘం చైర్మన్, పాలకవర్గాన్ని ఈ సందర్భంగాఅభినందించారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, ఏడీఓ సత్యనారాయణ, శ్రీపతి సత్యనారాయణ, దుదుక సత్యనారాయణ, సుంచు యాదగిరి, చింత ప్రకాష్, దోర్నం రమేష్, దాసి సోమేశ్వర్ దోర్నం గోపాల్ యాట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం దినోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, బుధవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల గూడూరు లో, ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని అలాగే సమాజం పట్ల సేవా దృక్పథాన్ని ఎన్ఎస్ఎస్ కార్యక్రమం పెంపొందిస్తుందని, సామాజిక సేవ ప్రతి విద్యార్థి పెంపొందించుకోవాలని, సమాజం పట్ల తన బాధ్యత గుర్తు ఎరగాలని, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరశురాములు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్. యూనిట్ కార్యక్రమం అధికారి సిహెచ్. చిట్టిబాబు, అధ్యాపకులు అరవింద్, రమేష్, మహేందర్ మొదలైన వారు పాల్గొన్నారు. విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యూనిట్ తరఫున పండ్లను పంపిణీ చేశారు.

# సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

-మన సంస్కృతి సాంప్రదాయాలు ఆరోగ్యంతో ముడిపడి ఉన్నాయి

-సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- అంగన్వాడీ పర్యవేక్షకురాలు రజిత

-నంగునూరులో పోషకాహార సదస్సు

-అంగన్వాడి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నంగునూరు, సెప్టెంబరు 24 (తెలంగాణ పత్రిక):





మహిళలు సరైన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని అంగన్వాడి (పర్యవేక్షకురాలు) సూపర్వైజర్ రజిత అన్నారు. పోషణ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1 లో పోషకాహార సదస్సుతో పాటు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ తోట పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, తల్లులకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పర్యవేక్షకురాలు రజిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, క్యారెట్, బీట్రూట్, మొలకెత్తిన విత్తనాలు, పాలు ఆహారంలో భాగం చేసుకోవాలని చెప్పారు. చిరు ధాన్యాలను తీసుకుంటే మంచిదని తెలిపారు. తరచూ కోడిగుడ్లు, మాంసం, చేపలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిమ్మకాయలో సీ విటమిన్ పుష్కలంగా ఉంటుందన్నారు. బెల్లంలో ఐరన్ లభిస్తుందని చెప్పారు. కిశోర బాలికలు తరచూ బెల్లం, పల్లీలు, నువ్వులు తీసుకోవడం ద్వారా రక్తహీనతకు గురికాకుండా ఉంటారని తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఆరోగ్యంతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. బతుకమ్మ పండుగ శాస్త్రీయతను వివరించారు. సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవడంలో భాగంగానే అంగన్వాడీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. క్లస్టర్ రిసోర్సు పర్సన్ శిరీష మాట్లాడుతూ సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కావలసిన ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు అంది ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అనంతరం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తోట పద్మ, నిర్మల, రమణ, ఎం.లక్ష్మీ, చంద్రకళ, వసంత, ఎస్ లక్ష్మీ, రాజ మల్లవ్వ, బి.పద్మ, జె. రేణుక, జి.పద్మ, ఉత్తర, బి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ వారి ఆప్ మీ చేతిలో

- వినియోదారులకు కొత్త ఆప్
- సాంకేతిక పరిజ్ఞానంతో
- విద్యుత్ పనులు సులభం

కామారెడ్డి, సెప్టెంబర్ 24 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)




విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో భాగంగా సాంకేతిక పరంగా వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా టి జి న్ పీ డీ సీ. ఎల్ యాప్ ను రూపొందించడం జరిగిందని , 20 ఫీచర్లతో టి జి ఎన్ పి డి సి ఎల్ యాప్ ఉందని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎన్ శ్రావణ్ కుమార్ అన్నారు . మొదట వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లేస్టోర్ లో టీ జీ ఎన్పీడీసీ ఎల్ అని టైపు చేసి డౌన్ లోడ్ చేసుకొని సేవలు పొందగలరని కోరుతున్నామన్నారు . ఇందులో 1) రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ : ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో జిపిఎస్ లొకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చు . తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారు . 2) కన్స్యూమర్ గ్రీవెన్స్ : i) న్యూ కంప్లైంట్ : వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును. వారి మీటర్ నెంబర్ , సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది . విద్యుత్ కు సంబంధించిన ప్రతి అంశం పై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు . ii ) కంప్లైంట్ స్టేటస్ : ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్ ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు . iii ) రి ఓపెన్ కంప్లైంట్ : ఫిర్యాదు చేసిన సమస్య పై సంతృప్తి చెందక పోతే మరల పునరావృతం చేసుకునే వీలుందన్నారు .3) సెల్ఫ్ రీడింగ్ : ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది . ప్రతి నెల వారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు . 4) పే బిల్: నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు . ఇది చాల సులభం , సౌకర్యవంతం , వేగవంతం , సురక్షితం . సమయం ఆదా చేసుకోవచ్చు . కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు . మారుతున్నా కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ గ మారుతుంది కనుక ఇలా చెల్లింపుచేయడం శ్రేయస్కరం .5) బిల్ హిస్టరీ : వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లుల చెల్లింపు గత చరిత్ర ఇందులో చూసుకోవచ్చని తద్వారా ప్రతి నెల బిల్లు ఎంత వస్తుంది పోల్చుకోవచ్చని అన్నారు . అలాగే విద్యుత్ వినియోగం ఏ నెల ఎంత పెరిగిందని చూసుకోవచ్చని తద్వారా పొదుపు చేసుకొని బిల్లు తగ్గించుకోవచ్చన్నారు . 6) ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ : ఆన్ లైన్ ద్వారా చెల్లించిన తాలూకు సమాచారం ఇందులో ఉంటుందని వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించిన సమాచారం ఇందులో వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు . 7) కొత్త కనెక్షన్ తీసుకునేందుకు కావాల్సిన వివరాలు : కొత్త కనెక్షన్ కు కావాల్సిన డాక్యుమెంట్ల వివరాలను ఇందులో పొందుపరచబడినవని తెలిపారు . ఎల్టి , హెచ్ టి సర్వీసుల కు చెల్లించవలసిన రుసుము వివరాలు ఉన్నాయని వాటికీ అనుగుణంగా చెల్లించవచ్చని పేర్కొన్నారు . అలాగే టీ జీ ఎన్పీ డీసీ ఎల్ ,మీ సేవ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు . 8) లింక్ ఆధార్ %6% మొబైల్ : వినియోగదారుల ఆధార్, మొబైల్ నంబర్లు లింక్ చేసుకోవడం వలన విద్యుత్ బిల్లుల ప్రతి సమాచారం ప్రతి నెల ఫోన్ లకు సమాచారం అందుతుందని ,అలా సమాచారం రావడం వలన వెంటనే యాప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని అన్నారు . 9) డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్ : వినియోగదారుల నెల వారి విద్యుత్ వినియోగం తాలూకు మీటర్ రీడింగ్ వివరాలు ఇందులో పొందుపరుస్తే బిల్లు తాలూకు పూర్తి సమాచారం వివరాలు చూపడం జరుగుతుందని చెప్పారు . 10) కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి : కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో పొందు పరచడం జరిగిందని, ఆ వివరాల అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . 11) పేరు , లోడ్ మార్పు గురించి : విద్యుత్ మీటర్ పేరు మార్పు గురించి సవివరాలు , లోడ్ గురించి వివరాలు ఇందులో ఉన్నాయని , ఇందులోని వివరాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు . 12) పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్ : విద్యుత్ ఉపకరణాలు ఎంత వాడితే ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో ఇందులో వివరించారు. 13) టారిఫ్ డీటెయిల్స్ : విద్యుత్ వినియోగం చార్జీల వివరాలు క్యాటగిరీల వారీగా ఇందులో సవివరంగా ఉంటాయని , గృహ వినియోగదారులు , గృహేతర వినియోగదారులు , పరిశ్రమలు తదితర వివరాలు క్యాటగిరీల వారీగా చార్జీల వివరాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు . 14) ఎనర్జీ సేవింగ్ టిప్స్ : ఇందులో విద్యుత్ ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించవలసిన పొదుపు సూచనలు విపులంగా పేర్కొన్నబడ్డాయని , విద్యుత్ పొదుపు చేయడానికి సూచనలను అనుసరించి విద్యుత్ ను పొదుపు గా వాడుకోవాలని కోరుతున్నారు . 15) సేఫ్టీ టిప్స్ : విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించడం జరిగిందని , ఎప్పటికప్పుడు వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నామని విద్యుత్ అనేది ప్రమాదకరం అని ప్రతి ఒక్కరు గుర్తించాలని, స్వీయ నియంత్రణ ముఖ్యమని , ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా రిపేర్లు చేయకూడదని ఈ సందర్భంగా కోరారు . 16) ఫీడ్ బ్యాక్ : వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల ఇక్కడ వారి అభిప్రాయాన్ని పంచుకోవచ్చని , ఇది చాల ముఖ్యం అని అందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకొని మరింత మెరుగైనసేవలు అందించేందుకు దోహదపడుతుందని చెప్పారు . 17) మై అకౌంట్ : మై అకౌంట్ లో వినియోగదారుల పూర్తి వివరాలు ఉంటాయని వారి మీటర్ తాలూకు వివరాలు, తదితర సమాచారం ఉంటుందని అన్నారు . 18) వినియోగదారుల బిల్లు సమాచారం : వినియోగదారుల బిల్లు తాలూకు సమాచారం ఉంటుందని , ఇందులో వినియోగదారుల సర్వీస్ నంబర్ ను నమోదుచేసి బిల్లు వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు . 19) వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారి ని సంప్రదించాలంటే ఇందులో నుండి తెలుసుకోవచ్చని అన్నారు . వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ పరిధిలోని అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని అన్నారు . ఇలా అధికారిని సంప్రదించే అవకాశం చేర్చడం జరిగిందని వివరించారు . 20) కాంటాక్ట్ అజ్ : ఇందులో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని , సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించి , సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఉందని అన్నారు . ఆ టోల్ ఫ్రీ నంబర్లు 18004250028, 1912 .

# పటాన్చెరు కేంద్రంగా రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

**-అక్టోబర్ 16 నుంచి 18 వరకు వాలీబాల్, కబడ్డీ పోటీలు**

పటాన్చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక

రాష్ట్రస్థాయి క్రీడలకు మరోసారి పటాన్చెరు వేదిక కానుంది. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను పటాన్చెరులో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్జీఎఫ్ జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా,



పటాన్చెరులో క్రీడలకు వేదిక కల్పించేందుకు సమ్మతించిందని తెలిపారు. అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్చెరు మైత్రి మైదానంలో అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలు జరగనున్నాయని వివరించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులు, వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనబోతున్నారని తెలిపారు. వారికి భోజనం, వసతి, బహుమతులను సొంత నిధులతోనే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా, రాష్ట్రస్థాయిలో విజేతలైన జట్లను జాతీయస్థాయి పోటీలకు కూడా సొంత నిధులతో పంపిస్తున్నట్లు చెప్పారు. పటాన్చెరును రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు తెగిన రోడ్డు

**-మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మట్టి కంకర పోయించిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం నుండి కోమట్ల గూడెం, నర్సిగూడెం, చింతగూడెం, జంగాలపల్లి, తాళ్ల గుంపు గ్రామాలకు వెళ్లాల్సిన ప్రధాన రహదారికి కాటినగరం, కోమట్లగూడెం గ్రామాల మధ్య నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనుల సందర్భంగా తాత్కాలికంగా పోసిన సైడ్ రోడ్డు, రాత్రి



కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇది తెలుసుకున్న గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు వెంటనే జెసిపి తో మొరం, కంకర ను పోసి ఆ గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేశారు. ఈ



కార్యక్రమంలో గంగారం మండల సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, వార్త రిపోర్టర్ కునూరు అశోక్, సైప రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన బెల్లంపల్లి ఏరియా

తెలంగాణ పత్రిక/ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా..

భూపాలపల్లి లో జరిగిన కంపెనీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ విభాగంలో మన బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులు పవర్ లిఫ్టింగ్ 57 kg విభాగంలో శ్రీ అనురాధ, 47 కిలోల విభాగంలో శ్రీ కోటంక మమత ,Gold మెడల్ సాధించిన మొదటి స్థానం లో నిలిచి కోల్ ఇండియా పోటీలకు ఎంపిక కావడం జరిగింది... అలాగే బాడీ బిల్డింగ్, 75 కేజీ విభాగంలో జే మొగిలి , గోల్డ్



మెడల్స్ సాధించి అక్టోబర్ 14 నుంచి 16 తేదీ వరకు నాగపూర్ వేదికగా జరుగు కోలింగ్ ఆస్థాయి పోటీలలో పాల్గొంటున్నారు..ఇదే స్ఫూర్తి ని కొనసాగించి కోల్ ఇండియా లో మళ్ళీ పథకం తేవాలని కోరుకుంటున్నాము. బెల్లంపల్లి ఏరియాకు గోల్డ్ మెడల్స్ సాధించి వన్నెతెచ్చిన క్రీడాకారులను బెల్లంపల్లి ఏరియా జిఎం తోపాటు ఏఐటిసి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# దారి మళ్లుతున్న యూరియా

**-ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు**

**-చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు**

**-ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వనం సుధాకర్**

కామారెడ్డి , సెప్టెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతుల పంటల ప్రయోజనార్థం వస్తున్న యూరియా బ్లాక్ కు తరలిస్తూ కొందరు ప్రైవేట్ డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారని , ఇదంతా చూస్తూ వ్యవసాయ అధికారులు చూసినట్లు వ్యవహరిస్తున్నారని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం





సుధాకర్ ఆరోపించారు ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పంటల అదును దాటిపోతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కావడం లేదని ఒకవైపు రైతు తీవ్ర కష్టాల్లో ఉంటే వారిని పట్టించుకునే నాదుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు . మరోవైపు ప్రైవేట్ డీలర్ల చేతుల్లోకి వెళ్లిన యూరియాకు అదనంగా రేటు పెంచుతూ లింకులు అంటగడుతున్నారని అన్నారు . ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ జిల్లా నాయకులు నర్సింలు రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# మైనర్ బాలికను గర్భవతిని చేసిన వివాహితుడికి, ఫోక్సో కేసు, ఎస్సీ ఎస్టీ చట్టం కింద జీవిత కాలం జైలు శిక్ష

తెలంగాణ పత్రిక/ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా..

మైనర్ బాలిక ను ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి, గర్భవతిని చేసిన కేసులో నిందితుడికి ఫోక్సో కేసు, ఎస్సీ ఎస్టీ కేసు కింద జీవిత కాలం జైలు శిక్ష , 70 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.... ద జిల్లాలోని ఓ మండలానికి చెందిన బాధిత మైనర్ బాలిక( 17 సం.) 8 వ తరగతి వరకు చదువుకొని, తర్వాత చదువు మానేసి ఇంటి దగ్గర వ్యవసాయ పనులు చేసుకుంటుంది. ఈ తరుణంలో ఇద్దరి పిల్లలకు తండ్రి అయిన ఓ వివాహితుడు బడిగే తిరుపతి (వయసు :26 సం., తండ్రి :ఉద్ధవ్ ) అనే వ్యక్తి ఆ బాలికను ప్రేమిస్తున్నానని, మాయ మాటలు చెప్పి శారీరకంగా వాడుకుని గర్భవతిని చేసాడు. 20/05/2020 న బాలిక మెడలో తాళి కట్టాడు. బాలిక తల్లిదండ్రులు తన మెడలో తాళి గురించి





ప్రశ్నించగా, ప్రేమ పేరుతో వేధింపులు,గర్భవతి అయినా విషయాలు తెలిపింది. ఇట్టి వివరాలతో బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌటాల పోలీస్ స్టేషన్ లో 23/05/2020 న ఫిర్యాదు చేయగా అప్పటి కౌటాల ఎస్.ఐ ఎ.ఆంజనేయులు (మొదటి ఐ.ఓ) గారు కేసు నమోదు చేసి, బి.ఎల్.ఎన్ స్వామి(రెండవ ఐ.ఓ, కాగజ్నగర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ), మూడవ ఐవో వై.వి.ఎస్ సుధీంద్ర అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆసిఫాబాద్ ( ఇంచార్జ్ ఎస్డిపిఓ కాగజ్నగర్ ), నాలుగవ ఐవో బి.బాలస్వామి ఐపీఎస్, ఏ.ఎస్.పి (ఇంచార్జ్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కాగజ్నగర్ ), ఐదవ ఐ ఓ ఏ కరుణాకర్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కాగజ్నగర్, లు దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరచగా పి.పీ జగన్మోహన్ రావు, సీ.డీ.ఓ అండ్ లైజనింగ్ ఆఫీసర్ పీ.రాంసింగ్ ఏ.ఎస్.ఐ గారు సాక్షులను హాజరు పరచగా జడ్జి గారు సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో నిందితుడు తిరుపతి కి జీవిత కాలం జైలు శిక్ష మరియు 70 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి గారు తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత డిఎస్పీ వాహిదుద్దీన్ , కౌటాల సిఐ సంతోష్ కుమార్ , ఎస్సై చంద్రశేఖర్ , కోర్టు సిడిపిఓ షిండే బాలాజీ ఏఎస్ఐ, భరోసా సెంటర్ అడ్వకేట్ శైలజ, ఇతర పోలీస్ సిబ్బంది ని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్ అభినందించారు.

# బాదిత కుటుంబాలను పరామర్శించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి, సెప్టెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ సాయిలు, మద్దని రాజయ్య తల్లి బాలవ్వ, దుబ్బాక పెద్ద గంగయ్య, పాల్వంచ ఎక్స ఉప సర్పంచ్, అనారోగ్యంతో చనిపోగా ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, సలీం, మామిళ్ళ రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు నవీన్ కుమార్, మధని శంకర్, చిన్న మల్లేష్, చెత్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు చెట్కూరి నర్సింలు పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, కదరీ మహీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరిని కలిసిన

**-ఖమ్మం కాంగ్రెస్ నేతలు**



సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

హైదరాబాద్ లోని కేంద్ర మాజీమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎక్స్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధా కిషోర్, రఘునాధపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అరివికట్ల ప్రేమ్ కుమార్, బండి నాగేశ్వర్ రావు, భూక్య బాషా, పోటు లెనిన్, గొడుగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కె. టైల్స్ అండ్ గ్రానైట్స్ షాప్ ప్రారంభం

సత్తుపల్లి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణ పరిధిలోని కాకర్లపల్లి రోడ్, శివసాయి అపార్ట్మెంట్ వద్ద సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత,



టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం షేక్ జానీ అండ్ షేక్ నాగుల్ మీరా ఎస్ కె. టైల్స్ అండ్ గ్రానైట్స్ షాప్ ను ప్రారంభించి, వారికీ, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# నేడు కల్లూరులో మంత్రి,ఎమ్మెల్యే పర్యటన

కల్లూరు, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

కల్లూరు మున్సిపాలిటీ లో నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ మట్టా దయానంద్



విజయ్ కుమార్ పర్యటించనున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10:45 లకు షాదీఖాన్ ఫౌండేషన్ స్టోన్, ఉదయం 11:15 లకు కన్స్ట్రక్షన్ లైబ్రరీ బిల్డింగ్ ఫౌండేషన్ స్టోన్, ఉదయం 11:30 లకు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో యూనిఫామ్స్ , టెస్ట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12:00 లకు కల్లూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు కార్యక్రమాలో వారు పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్, నాయకులు, అభిమానులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

# గ్రంథాలయములో నేడు బతుకమ్మ సంబరాల - చైర్మన్ వీరబాబు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో ప్రభుత్వ ఆదేశానుసారం నేడు బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు చెప్పారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25 గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుండి జరిగే ఈ వేడుకకు మహిళా అధికారులతో పాటు ఉద్యోగులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, గృహిణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ వేడుక తెలంగాణ జీవనాడి అని, అంగరంగ వైభవంగా పూల పండుగను కలిసికట్టుగా జరుపుకుందామని చెప్పారు. ఈ సమావేశంలో కార్యదర్శి కరుణ కుమారి, గ్రంథ పాలకురాలు మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది పాఠకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొననున్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

మండలం లోని సీతారాంపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణామాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు కూడా ఆకుకూరలను ఎక్కువగా తినిపించాలని అన్నారు. కాల అనుకూలంగా వచ్చే పళ్ళను ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. గర్భిణీలు ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారాలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, అంగన్వాడి టీచర్ వాణి, నిర్మల, ఆశా వర్కర్లు కవిత, లావణ్య, ఆయాలు మంజుల, సుశీల, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు నైపుణ్య శిక్షణ



మోతె సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక

మండల కేంద్రం లోని శ్రీ శక్తి భవన్ లో బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం మండల సమాఖ్య అధ్వర్యంలో పాడి పశువుల పెంపకం గొర్రె పోటేళ్ళ పెంపకం తో పాటు కోళ్ళ పెంపకం పై అవగాహన కల్పించారు పెరటి కోళ్ల కు వచ్చే జబ్బులు వాటి నివారణ టీకాలు ఆరోగ్య పరి రక్షణ లాభ సాటి ఆదాయ మార్గాలను తెలియ జేయటం జరిగింది పొట్టేళ్ల పెంపకం యజమాన్య పద్ధతులు నట్టల నివారణ వ్యాధి నివారణ టీకాల పైన మేలైన పద్ధతుల పైన తక్కువ సమయంలో అధిక బరువు పెరగడం సులభమైన పద్ధతిలో మాంసాన్ని పెంచే పద్ధతులను సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఏ పి యం మంజుల పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సీసీ లో ఉపేందర్ విజయలక్ష్మి వి బి కే లు శ్రీలత పిచ్చమ్మ కృష్ణ గురుస్వామి మణేమ్మ ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సు

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి ( యాదాద్రి)



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ పథకాలపై జిల్లా పరిశ్రమల కేంద్రం సహకారంతో జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరి కుంట్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ట్రైనర్ హేమాద్రి మాట్లాడుతూ కొత్త వ్యాపారాలను ఏ విధంగా ప్రారంభించాలో ఉన్న వ్యాపారాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచుకోవాలో వివరించారు.లీడ్ డిస్టిక్ బ్యాంక్ ఆఫీసర్ వంశీ మాట్లాడుతూ బ్యాంకులలో ఏ విధంగా లోన్లు పొందాలి కావాల్సిన అర్హతలు ఏమిటి సంబంధిత వివరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు,ఈడిసి అసిస్టెంట్ మేనేజర్ బత్తిని మహేష్ గౌడ్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక,గీత,వాసు దేవ్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం స్టేషన్ హౌస్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలి, జనం కోసం, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 24,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ డివిజన్లో గల అంజయ్య నగర్ స.నెం. 134,135,136. ప్రభుత్వ భూమిలో ఉన్న పార్కు స్థలాన్ని దొంగ పట్టాలతో కబ్జాకు పాల్పడిన 5 గురిపై క్రిమినల్ కేసులు, దర్యాప్తుకు తేది : 17.03.2025 రోజున రాయదుర్గం పోలీసులకు శేరిలింగంపల్లి తహసీల్దార్ కె.వెంకారెడ్డి ఫిర్యాదు చేస్తే కేసులు బుక్ చేయని రాయదుర్గం స్టేషన్ హౌస్ ఆఫీసర్. కనీసం తహసీల్దార్ లేఖను పరిగణనలోకి తీసుకోకపోవడం శోచనీయం. తిరిగి శేరిలింగంపల్లి తహసీల్దార్ తేది: 03.09.2025 నాడు రిమైండర్ పంపితే, తిప్పి తిప్పి 16.09.2025 నాడు తీసుకొని అక్నాలెడ్జ్ మెంట్




ఇచ్చిన రాయదుర్గం పోలీసులు. మండల అత్యున్నత అధికారి, మెజిస్ట్రేట్ హోదా కలిగిన తహసీల్దార్ ఫిర్యాదును ఇలా నిర్లక్ష్యం చేయడం శోచనీయమని 'జనం కోసం ' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి, తీవ్రంగా దుయ్యబట్టారు. డిప్యూటీ కలెక్టర్ ఫిర్యాదునే ఇలా నిర్లక్ష్యం చేసిన రాయదుర్గం పోలీసులు సామాన్యునికి ఏం న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలు రాయదుర్గం సిఐ ముడుపులు పుచ్చుకుని ప్రభుత్వ భూమిలోని పార్కు కబ్జాపై తహసీల్దార్ ఫిర్యాదును పక్కకు పెట్టాడని, విచారణ జరిపిస్తే నిజాల నిగ్గు తేలుస్తామని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు..



# కోటగిరిలో 82వ మహాజన సభ సమావేశం

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24.

కోటగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సహకార సంఘ 82వ.మహాజన సభ సమావేశం సంఘ అధ్యక్షులు కూచి సిద్దయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి కార్యదర్శి గత సమావేశపు తీర్మానాలు 2004- 25 సంవత్సరాలు వార్షిక పరిపాలన నివేదిక జమా-ఖర్చులు, వ్యాపార ఖాత లాభ నష్టముల ఖాత, ఆస్తి-బాధ్యతను పట్టికల పరిశీలన ఆమోదము, 24- 25 సంవత్సరపు ఆదానపు ఖర్చుల పరిశీలన ఆమోదము, 2025 -26 సంవత్సరపు అంచనా బడ్జెట్ ఆమోదం, 2024 -25 సంవత్సరపు ఆడిట్



రిపోర్ట్ పరిశీలన ఆమోదము చదివి వినిపించారు. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ.... సహకార సంఘం ఆధ్వర్యంలో దాన్యం కాటాలను ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయాలని రైతులు కోరారు. సంఘం ద్వారా రుణం పొందిన సభ్యులకు సహజ మరణం పొందినచో ఇన్సూరెన్స్ ను ఇవ్వాలని మహాజన సభ సమావేశంలో తీర్మానం చేయడమైనది. 2005 -26 సీజన్ కు తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరారు. సహకార సంఘ కార్యదర్శి స్థానిక వ్యక్తికి నియమించాలని రైతులు డిమాండ్ చేశారు. స్థానిక వ్యక్తి రైతు కాని వ్యక్తికి బోనస్ డబ్బులు ఎలా ఇస్తారని మహాజన సభ సమావేశంలో అధ్యక్షులకు పాలకవర్గానికి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దయ్య సహకార సంఘ సభ్యులు ఆనంద్ దేశ్ పాండే బీమా సాయిరెడ్డి గాండ్ల వీరేశం శ్రీధర్ కోయకూర్ శ్రీనివాస్ సహకార సంఘం ఇంచార్జ్ సీఈవో వడ్ల విట్టల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేయడం దుర్మార్గం

.-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.

శివంపేట తెలంగాణ పత్రిక 24

శివ్వంపేట లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని, రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయొద్దని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా రేపు సెక్రటేరియట్ కి వెళ్లి తమ సమస్యలు చెప్పుకుందామని వేళ్ళబోతున్న ఆగన్వాడీ టీచర్స్,హెల్పేర్స్ ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన కంచాలను తొలగించి మనది కార్మిక ప్రభుత్వం కార్మికులు నేరుగా ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకురావచ్చు అన్ని గొప్పలు చెప్పి అంగన్వాడీ సమస్యలు చెప్పుకుందామని వస్తున్న అంగన్వాడి టీచర్ల యూనియన్ నాయకుల ఇండ్ల దగ్గర



మధ్యాహ్నం వెళ్ళి అరెస్టులను చేయడం దుర్మార్గమన్నారు గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వంలోని నిర్బంధలు ఎక్కువయ్యాయని ఆయన అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లోని ఐదేళ్ల లోపు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రీ ప్రైమరీ విద్యను అందించాలనే ప్రభుత్వ నిర్ణయంతో అంగన్వాడీ కేంద్రాలు మూతపడే ప్రమాదం ఉందని, ఆ కేంద్రాల్లో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మహిళలు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఐసిడిఎస్ అధికారులు చొరవ తీసుకొని అంగన్వాడి యూనియన్ల ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలను ఎత్తివేయాలనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్రకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ వంత పాడటా0 దుర్మార్గమని పేర్కొన్నారు. మద్యాహ్నం ను0డే అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను అరెస్టు చేయడం అప్రజా స్వామికమని తెలిపారు. అంగన్వాడి టీచర్ల, హెల్పర్ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే అంగన్వాడీ కేంద్రాల్లోని లబ్ధిదారులు ప్రజలు ఇతర రంగాల కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

-ఉచిత చేపపిల్లల పంపిణీని ఉత్తదేనా?
-బెల్లంకుంటలో చేపపిల్లలను వదిలిన ముదిరాజులు!
-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

సిద్దిపేట/చిన్నకోడూరు, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ముదిరాజు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మండిపడ్డారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీ పైన చేప పిల్లలు పంపిణీ చేసిందని తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని బెల్లం కుంటలో బుధవారం చేప పిల్లలు వదిలినట్లు తెలిపారు. మాజీ



ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో గత పది సంవత్సరాల నుంచి 100 శాతం సబ్సిడీపైన ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు .మత్స్యకారులకు కేటాయించిన బడ్జెట్ ఎటు పోతుందని ప్రశ్నించారు. ప్రభుత్వానికి మత్స్యకారుల పట్ల చిత్తశుద్ధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీ పైన చేప పిల్లలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో మత్స్యకారుల పరిస్థితి అధోగతిగా మారిందని ముదిరాజ్ మత్స్య కారులను పట్టించుకునేవారు లేరని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని నమ్ముకుంటే మత్స్యకారుల పరిస్థితి ఇలా అగమ్యగోచరంగా మారిందని మండిపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు పెద్దలు, ముదిరాజ్ సంఘం సభ్యులు పరకపెల్లి ప్రసాద్, అంబటి కనకయ్య, ఉప్పర బోయిన సంతోష్, జంగిటి అరవింద్, కోరబోయిన బాబు, చెరుకు స్వామి, రొంపల్లి రాజు, రాగిరి చంద్రం, గంటా శ్రీనివాస్, కోరబోయిన సుధాకర్ తదితరులు ఉన్నారు.

## నూకలమర్రి గ్రామంలో ఓటు చోరీ కార్యక్రమాన్ని నిర్వహించిన వేములవాడ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

వేములవాడ రూరల్, సెప్టెంబర్,24, తెలంగాణ పత్రిక.



వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు రోమాల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నూకలమర్రి గ్రామంలో "ఓటు చోరీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారి ఆలోచనల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ఈరోజు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 142 బూత్‌లో గడప గడపకు వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించారు. మరణించిన ఓటర్ల పేర్లు, రెండుసార్లు నమోదైన ఓటర్లు, ఇంటి నెంబర్ లేని వారి ఓట్లు,తప్పు ఓటర్ నంబర్లు వంటి అంశాలను గుర్తించి రికార్డు చేశారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటు చోరీ అనే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్,రోమాల ప్రశాంత్, రెకాబ్ గారు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-చేనేత సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న విప్**

వేములవాడ, సెప్టెంబర్,24, తెలంగాణ పత్రిక.





చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..బుధవారం వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి -వినియోగదారుల సంఘం లిమిటెడ్ 78 వార్షిక 93 వ సర్వసబ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు..నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసమని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు.వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.. రైతుల మాదిరిగానే నేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్న భీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ పథకంలో నమోదు కాబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు.. జిల్లా పరిధిలో చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటివరకు 15.62 లక్షల మంది చేయడం జరిగిందని అన్నారు..ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో.. పార్లమెంట్ సందర్శించిన ఖమ్మం విద్యార్థులు

**-ఈ అవకాశం కల్పించినందుకు పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన అభినవ్ స్కూల్ పిల్లలు, యాజమాన్యం**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఢిల్లీ: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసు లేఖతో విజ్ఞాన యాత్రలో భాగంగా న్యూఢిల్లీలోని భారత పార్లమెంట్ భవన సముదాయం, పార్లమెంట్ మ్యూజియాన్ని ఖమ్మం నగరంలోని అభినవ్ స్కూల్ విద్యార్థులు బుధవారం సందర్శించారు. ఇటీవల ఈ పాఠశాల యాజమాన్యం ఎంపీకి విజ్ఞప్తి చేయడంతో.. వెంటనే స్పందించి ఢిల్లీలోని ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో అక్కడ సందర్శన ఏర్పాట్లు పర్యవేక్షించడమే గాక..స్వయంగా విద్యార్థులను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా..ఎంపీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, దేశ అత్యున్నత చట్టసభను సందర్శించడం ద్వారా.. ప్రజాస్వామ్య గొప్పతనం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడాలనే ఆకాంక్ష బాల్యం నుంచే మనసులో బలపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ విశేషాలు తెలియజేసి.. విద్యార్థులను ప్రోత్సహించిన ఎంపీ రఘురాం రెడ్డికి అభినవ్ స్కూల్ ప్రిన్సిపాల్ పారుపల్లి అరుణ, కరస్పాండెంట్ రమణ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# రేపటి ఆర్ఎస్ఎస్ శత సంవత్సర ఉత్సవ విజయదశమి వేడుకలు విజయవంతం చేద్దాం

**-బీజేపీ వేములవాడ పట్టణ అధ్యక్షులు**

వేములవాడ, సెప్టెంబర్,24, తెలంగాణ పత్రిక.



ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందు బంధువు రేపు గురువారం రోజున త్రినేత్ర ఫంక్షన్ హాల్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు ఉపాధ్యక్షులు కట్కం శ్రీనివాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పట్టణంలో ఎదగడాన్ని ఓర్చుకొని వెదవలు ఫ్లెక్సీ రాజకీయాలు చేస్తున్నారు మొన్న మోడీ పుట్టినరోజు ఫ్లెక్సీ ఈరోజు ప్రతాప రామకృష్ణ గారి బ్యానర్ను చించడం మీ అసమర్థత చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో పిన్నింటి హన్మండ్ల బిల్లా కృష్ణ హరి మహంకాళి శ్రీను మామిండ్ల లక్ష్మీరాజ్యం జవ్వాజి శేఖర్ మెరుగు లక్ష్మణ్ వాసం మల్లేశం గుంటి కనకయ్య అన్నం నరసయ్య నేరెళ్ల సాయి గుడిసె మనోజ్ రేగుల శ్రీకాంత్ జడల నరసయ్య లాల శేఖర్ సిరివేరి బాబు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ అడ్వాన్స్ డైస్, రేడియాలజిస్ట్ వారికి కూడా పాత జీవో ప్రకారం పి ఆర్ సి కలిపి జీతం ఇవ్వాలి

**-ఎన్ హెచ్ ఎం యూనియన్ ఉపాధ్యక్షులు చిరంజీవి**

తెలంగాణ పత్రిక /కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా..



పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని, ఎన్ హెచ్ ఎం అన్ని విభాగాల వారి మాదిరిగానే డైస్, రేడియాలజిస్ట్ వారికి కూడా పాత జీవో ప్రకారం పి ఆర్ సి కలిపి జీతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ సూపరిండెండెంట్ ఎండి షఫీ యుద్దీన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు చిరంజీవి మాట్లాడుతూ లక్షల రూపాయల జీతం పొందే పర్మినెంట్ కార్మికులకు రూ. 25 వేల దసరా అడ్వాన్స్ ఇస్తున్నప్పుడు, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీసం రూపాయలు రూ.20 వేల దసరా పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పర్మినెంట్ ఉద్యోగులకు అడ్వాన్స్ ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, వారికి రూ.50 వేలు చెల్లించాలని కూడా కోరుతున్నామని చెప్పారు. ప్రతి సంవత్సరం పర్మినెంట్ ఉద్యోగులతో కలిసి శ్రమించి ఎన్ హెచ్ ఎం సంస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విస్మరించడం తగదని పేర్కొన్నారు. వారికి కూడా పండుగ ఉంటుందని ప్రభుత్వం గుర్తించాలని, వారికి కూడా రూపాయలు 20 వేల దసరా అడ్వాన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం స్కీము లో పనిచేస్తున్న వారందరితోపాటు డైస్, రేడియాలజిస్ట్ వారికి కూడా నూతన జీవో ప్రకారం కాకుండా పాత జీవో ప్రకారము పిఆర్సి కలిపి జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.లిఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ వర్కర్స్ మరియు ఔట్సోర్సింగ్ యూనియన్ కోశాధికారి సిహెచ్ నాగేష్, డి.పి.ఎం.యూనిట్. డిస్ట్రిక్ట్ అకౌంట్ ఆఫీసర్ ప్రవీణ్, సైకాలజిస్ట్ లీద్య, షకీల్, జీవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులో 50% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**-జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తరువు కాపీని అందుకున్న టి యు డబ్ల్యు జే( ఐజేయు) ప్రతినిధులు**
**-జారీ చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపిన టీయూడబ్ల్యూజే( ఐజేయు) జిల్లా శాఖ**

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ (24 తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50 శాతం రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే( ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు మాసాల క్రితం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. ఆమెకు జిల్లా కలెక్టర్ బుధవారం జిల్లా విద్యా శాఖ ద్వారా ఇతరులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా శాఖ అధ్యక్షులు మల్లవరపుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్, నిజనిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, రవి కిరణ్ తదితరులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వంశీ దయానంద్ మాట్లాడుతూ, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు 50% రాయితీ కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు, డీఈవో ఇతరులు జారీ చేశారని అన్నారు. ఈ విషయమై జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల యజమానులు, ట్రస్మా ప్రతినిధులు తమ పట్ల మానవత దృక్పథంతో సానుకూలంగా వ్యవహరించి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ కల్పించాలని కోరారు.

# రాష్ట్రమంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ వినతి అందజేసిన పంచాయతీ సిబ్బంది

**-పండుగ పూట జీతాలులేక ఇబ్బంది పడుతున్న పంచాయతీ కార్మికులు**

గొల్లపల్లి సెప్టెంబర్ 24తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు జనవరి ఫిబ్రవరి జూన్ జూలై ఆగస్టు పెండింగ్ లో వేతనాలు వెంటనే ఇవ్వాలని పండుగ పూట పస్తులు ఉండే కాలం వచ్చిందని జీతాలు వెంటనే ఇవ్వాలి జీవో 51 రద్దుచేసి కేటగిర్లవారీగా చేయాలి ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ లాంటి సదుపాయాలు కల్పించాలి ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 20 లక్షలు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి కారోబార్లకు అసిస్టెంట్ పంచాయతీ సెక్రటరీ, బిల్ కలెక్టర్ గా చేర్చాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ కు గ్రామపంచాయతీ సిబ్బంది వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య, చెవులమది రాజయ్య, గంగాధర పోచవ్వ, చెవుల మద్ది పోసావా, ఎనగందుల లక్ష్మి, కాల్లలక్ష్మి, నలువాల జమున, పాల్గొనారు

# బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్



చిగురుమామిడి,సెప్టెంబర్24 (తెలంగాణ పత్రిక):

మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి తిరుపతి గౌడ్ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.బాధ్యతలు స్వీకరించిన తాళ్లపల్లి తిరుపతి మాట్లాడుతూ బీసీ సంఘం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని,తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కొల్చారం ఎస్సై మొహీనుద్దీన్...**




కొల్చారం, సెప్టెంబర్ 24 :-

సింగూరు నుంచి దిగువకు నీరు విడుదల చేసినందున మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం కొల్చారం ఎస్సై మొహీనుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు నుండి సుమారు 70 క్యూసెక్కుల నీరు దిగువకు పెంచడం జరుగుతుందని, నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారని, దీంతో మంజీరా గ్రామాల ప్రజలు, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపర్లు, చేపల వేటకు వెళ్లేవారు మంజీరా నది వైపు వెళ్ళకూడదని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున మండలంలోని మంజీరా తీర గ్రామాల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని, మంజీరా నది వైపు వరద ఉధృతితగ్గేవరకు వెళ్లొద్దని ఈ సందర్భంగా కొల్చారం ఎస్సై మొహినుద్దీన్ తెలిపారు.

# అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

దేవరుప్పుల, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామ బొడ్రాయి వద్ద ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భాస్కర్ వర్జుల కన్నయ్య అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, అర్చన,చండీ, పారాయణం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యాల ముత్తయ్య గౌడ్, పద్మ కుటుంబ సభ్యుల సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాద వితరణ జరిపారు.ద

# యూరియా టోకెన్లు రైతు వేదికలలో పొందాలి.

# ఫ్యాక్స్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నూతనకల్ సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక )



నూతనకల్ PACS చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి.నూతనకల్ మండలంలో రైతుల ప్రయోజనం కోసం ఇక మీదట యూరియా టోకెన్లు స్థానికంగా ఉన్న రైతు వేదికల్లో పంపిణీ చేయడానికి విస్తరింప చేస్తున్నట్టు నూతనకల్ PACS చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తెలిపారు బుధవారం నూతనకల్ తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నూతనకల్ మండల కేంద్రంలోకి గ్రామాల నుంచి వచ్చిన రైతులు యూరియా తీసుకోవడానికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని దానిని గ్రహించి ఇక మీదట రైతువేధికాల్లో టోకెన్లు అందించి యూరియా మాత్రం నూతనకల్ పీఏసీయస్ కార్యాలయంలో అందిస్తామన్నారు. ఈ నెల 25 నా నూతనకల్ రైతు వేదికలో, 26 దర్శన పెల్లి రైతు వేదికలో, 27 నా తాళ్ల సింగారం రైతు వేదికలో, అక్టోబర్ 1న మిర్యాల రైతు వేదికలో యూరియా టోకెన్లు అందిస్తున్నట్టు వివరించారు ఈ యూరియా టోకెన్లు అందించే సమయంలోనే యూరియా ఎప్పుడు పంపిణీ చేసేది తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాసరావు, నాగరాజు, నూతనకల్ మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానయ్య, సాయి ప్రసాద్, మౌనిక పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక



# డ్రైనేజీలో పూడికలు తీయాలి



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)

డ్రైనేజీలలో పూడికలు తీయాలని మందమర్రి పట్టణంలోని రెండవ జూన్ లోని బ్రహ్మంగారి ఆలయం సమీపంలోని కార్మికుల కోరుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చిన్నపటి వర్షానికి మురుగునీరిల్లలోకి వస్తుందని కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నప్పటి వర్షానికి కూడా మెయిన్ డ్రైనేజీ పొంగిపొర్లుతుండడంతో కాలనీలలో పై నుండి వచ్చే నీరు ఇళ్లలోకి చేరుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మార్కెట్ నుండి స్టేషన్ రోడ్డు వెళ్లే మెయిన్ డ్రైనేజీ కాల్వను పూడికలు తీయాలని అప్పుడే వర్షం నీరు ఇళ్లలోకి చేరకుండా ఉంటుందని కార్మికులు సింగరేణి అధికారులను కోరుతున్నారు.

# చెరువు నీటిలో మునిగి పోయిన వరి



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని హాస్టల్ తండా గ్రామ శివారులో చెరువు నీటిలో వరి పంటలు మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చెరువులోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో ఆ గ్రామానికి చెందిన రైతు బాదావత్ రామారావు రెండు ఎకరాలలో వేసిన వరి పంట పూర్తిగా చెరువు నీటిలో మునిగిపోయింది. అలాగే బాదావత్ శ్రీకాంత్ ఒక ఎకరం, బానావత్ చందు 20 గుంటలలో వేసిన వరి పంట మునిగిపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేశారు. వరి పంట పూర్తిగా మునిగిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు. కాగా పలు గ్రామాల చివరలో కూడా రైతులు వేసిన వివిధ పంటలు వరద నీటిలో మునిగిపోవడంతో నష్టపోయారు.

## వాసవి క్లబ్స్ కోదాడ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



కోదాడ : సెప్టెంబర్ 24 ( తెలంగాణ పత్రిక)

కోదాడ వాసవి క్లబ్స్ అద్వర్యం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక కోదండ రామాలయం లో అమ్మవారి అలంకరణకు 3,116/ మరియు అన్నప్రసాద వితరణకు 37,000/ దాతల సహకారం తో ఉత్సవ కమిటీ బాధ్యులు పైడిమర్రి నారాయణ రావు కు రామాలయం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, వాసవి క్లబ్స్ ఐఈసి అధికారి వంగవీటి వెంకట గురుమూర్తి అందజేశారు. 700 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంనకు సహకరించిన వాసవి క్లబ్ ,వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ ,వాసవి యూత్ క్లబ్ కోదాడలకు,దాతలకు క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్ కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి జగిని ప్రసాద్,ఆర్ సి బెలిదే భరత్, జడ్ సి వంగవీటి నాగరాజు, డి ఐ జిల్లా లక్ష్మీ నరసయ్య, డిపిఓ లు బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి సతీష్ బాబు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు యాదా కిరణ్, సెక్రటరీ అఖిల్ సాయి,వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు చుండూరు నాగమల్లేశ్వరరావు చిత్తలూరి భాస్కరరావు, రంగా కోటేశ్వరరావు,గౌరవ సలహాదారులు గరిడేపల్లి లక్ష్మణరావు, పలువురు వాసవి క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఢిల్లీ: కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం.. బుధవారం న్యూఢిల్లీలో జరగ్గా.. ఖమ్మం ఎంపీ, స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా..కమిటీ చైర్మన్ డాక్టర్ నిషికాంత్ దూబే, రాజ్యసభ సభ్యులు, ప్రసిద్ధ తెలుగు సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, ఎంపీ, ప్రముఖ సినీనటి కంగనా రనౌత్.. పలు రాష్ట్రాల ఎంపీలతో కలిసి.. కీలక అంశాలపై చర్చించారు.

# ఆరోగ్యంపై మహిళలు దృష్టి సారించాలి

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక)





ఆరోగ్యంపై మహిళలు దృష్టి సారించాలని స్త్రీ వైద్య నిపుణులు డా.శ్రావ్య, డా.ప్రీతి, డా.లక్ష్మీ కోరారు. స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళా వైద్య నిపుణులు బుధవారం జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్య పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ ను అడ్డుకున్నగ్రామస్తులు

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



మందమర్రి మండలం సొనంగపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ కె ఓ సి ప్రాజెక్టు 2 విస్తరణ కోసం చేపట్టిన గ్రామ పంచాయతీ ప్రజల అభిప్రాయ సేకరణను గ్రామస్తులు పలువురు అడ్డుకున్నారు.సింగరేణి అధికారులు తహసిల్దార్ ఓసి కి సంబంధించిన విస్తరణ పనుల కోసం గ్రామపంచాయతీ పరిధిలోని అవసరమైన భూముల కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడానికి గ్రామానికి వచ్చిన అధికారులను గ్రామస్తులు అడ్డుకొని ఓసి విస్తరణ చేస్తే గ్రామానికి అడుగంటి భూగర్భ జలాలు, వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం, గ్రామం పై ఓసి మట్టి పడుతుందని పేలుళ్లకు ఇల్లు నష్టపోవాల్సి వస్తుందని వివరిస్తూ గ్రామ అభివృద్ధికి విరోధంగా ఉంటుందని గ్రామస్తులు అధికారులను నిలదీశారు.రైతులకు సంబంధించిన భూములు లేకపోయినప్పటికీ గ్రామానికి నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఓసి పనులను విరమించుకోవాలని పలువురు గ్రామస్తులు అధికారులకు విన్నవించారు...ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విస్తరణలో భాగంగా ప్రజలకు సంబంధించిన పట్టా భూములు లేవని అనుమతి ఇవ్వాలని వారు కోరారు ఎంత నచ్చచెప్పినప్పటికీ ప్రజలు వినకుండా ఓసి వద్దని భీష్మించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు బచ్చలి ప్రవీణ్ కుమార్, MD ఫిరోజ్, అసంపల్లి శివకుమార్, బచ్చలి రాములు, రామగిరి కుమారస్వామి, పెద్దపెల్లి రాయరాం, చిందం శంకర్, ఆసంపల్లి అనిల్ కుమార్, MD ఆఫ్రోజ్, చిరుత గోపి, ఆవుల రమేష్, బండి ప్రసాద్, అరికిళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారినిదర్శించుకున్న మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)





శరన్నవరాత్రిఉత్సవాల్లోభాగంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు RK1A సమీపంలో గల "దుర్గాదేవి" అమ్మవారిని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు,పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు, కమిటీ సభ్యులు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మ వారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

-తొర్రూరులో ఘనంగా జరుగుతున్న వేడుకలు

పాలకుర్తి/తొర్రూరు, (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు పట్టణంలోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఢ్యమి రోజున ఆలయ ప్రధాన అర్చకులు వెన్నప్ప సంతోష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో శోభాయమానంగా సింగారించి, విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. పుష్పాలతో, ముత్యాలతో, చందనంతో కట్టిపడేసేలా అలంకరించిన అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుంచే భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ%ో% శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ విజయదశమి వరకు ప్రతిరోజూ అత్యంత వైభవంగా నిర్వహించబడతాయి. ప్రతిరోజూ అమ్మవారిని వివిధ అలంకారాల్లో దర్శనమిస్తారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు మాలలు ధరించి భద్రకాళి అమ్మవారిని ఆరాధిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అర్చకులు వివరించారు.



ముఖ్యంగా చండీ హోమం, సరస్వతి హోమం, విద్యార్థుల కోసం అక్షరాభ్యాసం, విజయదశమి రోజున వాహన పూజలు, సాయంత్రం 6 గంటలకు జమ్మి పూజ ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. ఆలయ పరిసరాలు పూర్తిగా పండుగ వాతావరణంతో కళకళలాడుతున్నాయి. విద్యుత్ దీపాలతో అలంకరించిన గోపురం, రథవీధులు, పూలతో శోభాయమానమైన అమ్మవారి ఆలయం భక్తుల హృదయాలను ఆకట్టుకుంటోంది. తొర్రూరుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపకటాక్షాలను పొందుతున్నారు. నవరాత్రుల సందర్భంలో అమ్మవారి మహిమను వివరిస్తూ పండితులు శాస్త్రోక్తంగా శ్లోకపఠనం చేస్తున్నారు.



భక్తులు గరగరాలూ, డప్పులు, భజనలతో అమ్మవారిని ఆరాధిస్తూ భక్తిరసంలో తేలియాడుతున్నారు. ప్రతి రోజు వేర్వేరు రూపాల్లో అలంకరించబడే అమ్మవారి దర్శనానికి విపరీతమైన ఉత్సాహం కనిపిస్తోంది. విజయదశమి రోజు వాహనపూజలతో పాటు అమ్మవారి మహా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆ రోజు తొర్రూరు పట్టణం అంతా అమ్మవారి నామస్మరణతో మార్మోగనుందని వారు తెలిపారు. అమ్మవారు బుధవారం రోజున గాయత్రి దేవి అలంకరణలో దర్శనమించారు.

# బతుకమ్మ చీరెలను తమహిళలందరికీ ఇవ్వాలి

-ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూడెం లక్ష్మి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24:

రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ కానుకగా మహిళలకు ఇస్తున్న చీరలను, తెలంగాణలోని మహిళలందరికీ ఇచ్చి మహిళలందరిని గౌరవించాలని గూడెం లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రోజున జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) కరీంనగర్ నగర కార్యవర్గ సమావేశం నగర అధ్యక్షురాలు కొట్టి అంజలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గూడెం లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం గ్రూపు మహిళలకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లుగా ప్రచారం




జరుగుతోందని,ఇది ఎంత మాత్రం కరెక్ట్ కాదని కొంతమంది మహిళలకు ఇచ్చి, కొంతమంది మహిళలకు ఇవ్వకుండా ఉండటం ఒక రకంగా వారిని అవమానించటమేనని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి, రాష్ట్రంలోని మహిళలందరికీ దసరా కానుకగా చీరెలను పంపిణీ చేయాలని ఆమె కోరారు. రాష్ట్రంలోని మహిళలందరూ ప్రభుత్వానికి ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఇది మర్చిపోయారా అని ఆమె ప్రశ్నించారు. కొంతమందికి ఇస్తే లాభం కంటే ప్రభుత్వానికి నష్టం ఎక్కువ జరుగుతుందని ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలని ఆమెఅన్నారు. దసరా కానుకగా ఇచ్చే చీరలు ప్రతి మహిళకు ఇవ్వాలని లేకుంటే మహిళల ప్రజా గ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, సహాయ కార్యదర్శులు ఎలిశెట్టి భారతక్క, ఉప్పల శ్రీ గుణ, ఉపాధ్యక్షులు గుమ్మడి సుజాత, బీర్ల రజిత తదితరులు పాల్గొన్నారు.

# దేవ రుప్పులలో వారాహి షాపింగ్ మాల్ ప్రారంభం







దేవరుప్పుల, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

సూర్యాపేట-జనగామ ప్రధాన రహదారి ప్రాంగణంలో దేవరుప్పుల మండల కేంద్రంలో బుధవారం వారాహి షాపింగ్ మాల్ ప్రారంభమైంది. బుక్క లక్ష్మయ్య-భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి షాపింగ్ మాల్ అధినేత బుక్క ఉపేందర్-భవాని దంపతుల కూతుర్లు ఝాన్సీ,శ్రీనిక ప్రారంభించారు. అనంతరం షాపింగ్ మాల్ లో పెద్ద ఎత్తున వినియోగదారులు వస్త్రాలు, డ్రెస్సులు తదితర వాటిని కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఉపేందర్ బంధువులు, వ్యాపారస్తులు, ఆయా పార్టీల నాయకులు, మండల ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులకు ఆదేశాలు**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక

బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30 లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి,



వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఆమరణ దీక్షకు సంపూర్ణ మద్దతు

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి. కృష్ణారావు**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సెప్టెంబర్ 26వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి పర్యవేక్షణ లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ బి సి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు . ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి.కృష్ణారావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బి.సి.డిక్లరేషన్ సభలో బి.సి.లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామని



వాగ్దానం చేసిందని , దానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారామ్ లో కి వచ్చాక అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం కి పంపింది . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్ ను అమలు జరిగేలా చూడాలని ఏవిధమైన అడ్డంకులు వచ్చినా వాటిని కాంగ్రెస్ పార్టీ పరిష్కరించి ఇచ్చిన మాటను ఖచ్చితంగా నిలబెట్టుకోవాలని , ఆ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు . బి.సి.ల స్థానిక సంస్థల రిజర్వేషన్ కోసం ఆమరణ దీక్ష కు పూనుకోవటమనేది చాలా గొప్ప విషయం అని అన్నారు . ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని బి.సి.సంఘాలు పార్టీల కి అతీతంగా బీసీలు అందరూ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెళ్ళూరి విజయకుమార్ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంత లక్ష్మి , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ , టౌన్ అధ్యక్షుడు మల్లికార్జున్ , జిల్లా యూత్ అధ్యక్షుడు కూరపాటి సతీష్ , టౌన్ మహిళా అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**-సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా మూడవరోజు బతుకమ్మ పండుగ సంబరాలు.**

సంగారెడ్డి సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారంసంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ , ఇంటర్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ ల ఆధ్వర్యంలో మూడవరోజు బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు.



ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి , పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు ఉద్యోగులు విద్యాశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఐ ఈ ఓ గోవింద్ రామ్ , ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలో భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి






**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక

బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు కాలనీల్లో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వరదల నియంత్రణలో సర్వే, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో వరదలు సంభవించడానికి గల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, కాల్వలు, చెరువులు, నదీ వాగుల ప్రవాహ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అవసరమైతే మాస్టర్ ప్లాన్ ఆధారంగా సవరణలు చేసి, శాశ్వత రీతిలో వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి సర్వే -ల్యాండ్ రికార్డ్స్ ఆర్. సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రామచంద్ర ఆలయంలో దుర్గామాతను దర్శించుకున్న అడ్లూరి మంత్రి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలోనీ శ్రీరామచంద్ర ఆలయంలో నవా దుర్గ దేవి నవరాత్రుల సందర్భంలో రామాలయంలో ప్రతిష్టించిన దుర్గామాతదంఅమ్మవారిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమసంతోష్, వైస్ ఛైర్మన్ పుర పాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు కొక్కుల జలంధర్, ఓరగంటి తిరుపతి, శాతల మహేష్, నాయకులు రాపల్లి గంగన్న, వెంకటేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, కుంభాకర్ అరుణ్ , కోల వెంకటేశ్,హరి కిరణ్, బుర్ర భూమయ్య గౌడ్, దాసరి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో శ్రీ మహాదుర్గ అమ్మవారు







కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24:

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు కరీంనగర్ లోని మహా శక్తీ టెంపుల్ లో బుధవారం, శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో, శాకాంబరి అలంకరణలో శ్రీ మహాదుర్గ అమ్మవారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు.

# రుద్రూర్ బస్టాండ్ ఆవరణలో శ్రమదానం



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24.

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో నేషనల్ సర్వీస్ స్కీమ్ డే కార్యక్రమంలో భాగంగా కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల చేత శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు బస్టాండ్ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగిస్తూ క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డాక్టర్ కె వెంకట్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ జయ సాయి ప్రసాద్ ప్రశాంతి అసిస్టెంట్ ప్రొఫెసర్ పిడి ప్రకాష్ అమల అసిస్టెంట్ ప్రొఫెసర్ విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మంచినీటి సరఫరా నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే అసంతృప్తి

సంగారెడ్డి సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ పెట్టండి



సంగారెడ్డి మున్సిపాలిటీలో నీటి సరఫరా లో నిర్లక్ష్యంపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం అధికారులతో సమావేశమై అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకు 7 ఎం.ఎల్. డి కేవలం 4 ఎం ఎల్ డి మాత్రమే సరఫరా అవుతుందని ఆయన అన్నారు. నేటి బకాయిలను వెంటనే వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎప్పుడు సమస్యలు వచ్చినా నీటి సరఫరా లో జాపం రాకుండా చూడాలని సెవన్కు బదులు ఫోర్ వస్తే ఎలా ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక కాలనీలో వస్తే ఒక కాలనీలో మంచినీరు రావడం లేదు ఆ నీరు కూడా మంచిగా శుద్ధిగా లేనటువంటి నీరు వస్తుందని ప్రజలు చెప్తున్నారు. ఇలాంటి అప్పుడు మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇకనుండి ప్రతిరోజు సెవెన్ ఎల్ ఎం డి వాటర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు మాధవి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 24.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ ను డాక్టరు వేణు మాధవి సమక్షంలో ఏర్పాటు చేసినారు. మీడియా ద్వారా డాక్టర్ శోభ మేడం మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల వారికి అందుబాటులో ఉండే విధంగా వేములకొండ గ్రామంలో మెగా హెల్త్ సెంటర్ ప్రోగ్రాంలో నిర్వహించినామని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు గైనకాలజిస్ట్ లకు సంబంధించిన వారి చెకప్ కోసం ప్రత్యేకంగా ఈ మెగా క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు 300 మంది వరకు హాజరై చెకప్ చేయించుకున్నారని. ప్రత్యేకంగా స్త్రీలకు గర్భకోశ కు సంబంధించిన చెకప్ పిల్లలకు ప్రత్యేక వైద్య సౌకర్యం కల్పించినామని టెస్టులు కూడా చేయించినమని మూత్రం పరీక్ష.రక్తం పరీక్ష. బీపీ.షుగర్. జనరల్ చెకప్ స్పెషల్ వైద్యుల చేత మెగా క్యాంపు లో ఏర్పాటు చేసినమని మాట్లాడినారు. ఈ మెగా క్యాంపుకు హాజరైన వారి అందరికీ అన్న ప్రసాదం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు,మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్, కసిర బోయిన లింగయ్య యాదవ్ ఏర్పాటు చేసి ఆయన స్వయంగా ఏర్పాట్లు చూసుకున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు వైద్య సిబ్బంది తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాల హెచ్చరిక నేపథ్యం

**-గిన్నిస్ బతుకమ్మ వేదిక సరూర్‌నగర్‌కు మార్పు**

హైదరాబాద్,సెప్టెంబర్24:

బతుకమ్మ ఉత్సవాలను ఎల్‌బి స్టేడియం నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి మార్చారు. ఈనెల 28 న ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన గిన్నిస్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఈవెంట్ ను 29 వ తేదీకి వాయిదా వేసినట్లు- రాష్ట్ర పర్యాటక శాఖ తెలియచేసింది. ఈ వరల్డ్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవాన్ని ఎల్.బీ. స్టేడియంలో కాకుండా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు- తెలిపింది. సరూర్ నగర్ లో సెప్టెంబర్ 29 న నిర్వహించే అతిపెద్ద బతుకమ్మ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిపింది. వరసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఎల్.బి స్టేడియం నుండి సరూర్ నగర్ స్టేడియంకు మార్చినట్లు- ఒక ప్రకటనలో పర్యాటక శాఖ తెలియచేసింది.

## అన్నపూర్ణ అవతారంలో కనకదుర్గమ్మ

**-ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం**

**-వేకువజాము నుంచే ఇంద్రకీలాద్రికి పోటెత్తన భక్తజనం**

విజయవాడ,సెప్టెంబర్24:

విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రోత్సవాలు మూడో రోజు అట్టహాసంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మ బుధవారం అన్నపూర్ణగా అభయం ఇచ్చారు. దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో.. రెండో రోజు వేదమాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు.. అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్‌శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు ఉవాచ. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు. అన్నపూర్ణాదేవి రూపం విశిష్టమైనది.. ఎందుకంటే.. ఎడమ చేతిలో బంగారు పాత్రతోపాటు- తన భర్త ఈశ్వరునికి భిక్ష అందించే రూపంలో అన్నపూర్ణను దర్శించుకుంటే ఆకలి బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రూపంలో అమ్మవారిని ధ్యానిస్తే.. ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారి చేతిలోని అక్షయ పాత్ర సకల శుభాలను కలిగిస్తుంది. లోకంలో జీవుల ఆకలి తీర్చడంకన్నా మించినది ఏదీ లేదని ఈ అలంకారం వెనుక ఉన్న అర్థం పరమార్థం.. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. అన్నపూర్ణాదేవి స్తోత్రాలతోపాటు- ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిని పారాయణం చేస్తే శుభ ఫలితాలు సంప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతారు. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. తెల్లవారుజామున 4 గంటలకే అమ్మ వారని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మంగళవారం ఒక్క రోజు అమ్మవారిని లక్ష మంది భక్తులు దర్శించుకున్నారని దేవాలయ ఉన్నతాధికారులు వెల్లడించారు. అలాగే ప్రసాదం, దర్శన టికెట్ల ద్వారా దేవస్థానానికి భారీగా ఆదాయం వచ్చిందని తెలిపారు. దసరా నవరాత్రులు నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు- చేసింది. అదీకాక.. విజయవాడలో కృష్ణా నదికి వరద పోటెత్తింది. దీంతో నదీ ఘాట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం విద్యుత్, నీటి పారుదల, దేవాదాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కమిషనర్ సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టారు.

# అభివృద్ధి కోసం కలిసికట్టుగా నడుద్దాం..

**-గన్నేరువరం మండల ప్రజలు, ఎమ్మెల్యే కవ్వంపల్లి తో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ....**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24:

మానేరు వాగు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషిచేసి రూ. 77 కోట్లు మంజూరు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి బుధవారం రోజున మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, గన్నేరువరం మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో బండి సంజయ్ కుమార్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు . దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ధన్యవాదాలు తెలియజేసిన వారందరికీ తిరిగి కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి సహకారంతోనే నేడు మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమయిందన్నారు. ప్రజల బలమైన కోరిక, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పట్టుదల నన్ను ముందుకు నడిపించాయని , ఆ దిశలోనే కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ కి పలుమార్లు వంతెన నిర్మాణం కోసం విజ్ఞప్తి చేసి రూ 77 కోట్లు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని బండి సంజయ్ కోరారు. ముఖ్యంగా గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పోరాడుతున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు.



ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లుసహా అనేక ఉద్యమాలు నిర్వహించారు. తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో బండి సంజయ్ కుమార్ వారి ఉద్యమానికి బాసటగా నిలిచారు. గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కేంద్రంలో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి వచ్చింది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, ఆ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గడ్కరీ తాజాగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు. మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు గుండ్లపల్లి పోతూరు రోడ్, బావూపేట ఖాజీపూర్ రోడ్డు నిర్మాణంవల్ల గన్నేరు వరంతోపాటు బెజ్జంకి, ఇల్లంతకుంట, కొత్తపల్లి, కరీంనగర్ మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ బ్రిడ్జి లేకపోవడంవల్ల గన్నేరువరం నుండి కరీంనగర్ కు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. దాదాపు 40 కి.మీల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. తాజాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యితే దాదాపు 30 కి.మీలకు పైగా దూరం తగ్గనుంది. చదువుకోవడానికి ప్రతిరోజు కరీంనగర్ వెళ్లే విద్యార్థులతోపాటు వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరబోతోంది. ఈ బ్రిడ్జి నిర్మించాలంటూ దశాబ్దన్నర కాలంగా పోరాడుతున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ తీరబోతోంది. వీరంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు.

# పాతులో దస్సి మృతి పై ప్రభుత్వ వెంటనే స్పందించాలి

**-మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 24/ అడవిదేవులపల్లి :

యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి తొక్కిసలాటలో గాయపడి మృతి చెందిన పాతలో దస్సి కుటుంబాన్ని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఒక రైతు మరణించింది అని అన్నారు ప్రభుత్వం రైతులకు ఎంత మేరకు యూరియా అవసరమో అంచనా లేకపోవడం వలన రైతులకు ఈ దుస్థితి దాపురించిందని తెలిపారు దస్సి కుటుంబాన్ని



ప్రభుత్వమే ఆదుకోవాలని వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కుటుంబంలో ఒకరికిఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు తదుపరి దస్సి కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ మరియు నల్లమూరి మరియు నల్లమోతుసిద్ధార్థ, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ బాలు నాయక్ మాజీ జెడ్పిటిసి సేవ నాయక్ కుందూరు వీర కోటిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు కొత్త మర్రెడ్డి,బండి వెంకటేశ్వర్లు, కేశబోయిన కొండలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళికామాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్24(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నేవారి జలాల్పూర్ గ్రామంలోని శ్రీ కాళికామాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మూడవరోజు అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం కాళికా మాత కు పంచామృతాలతో అభిషేకం అర్చన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఆలయ ప్రాంగణంలో హోమం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు



పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని, ప్రతిరోజు ఒక అవతార మూర్తిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలయ వ్యవస్థాపకుడు సత్యనారాయణ ఉపాధ్యక్షులు సుదర్శన్ నరేందర్ రెడ్డి.కోశాధికారి శ్రీనివాస్ కరణం చంద్రం గౌరవ అధ్యక్షులు రామారావు సార్ గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ , లక్ష్మారెడ్డి, ముఖ్య అతిథులుగా రాజు స్వామి, నాగేశ్వర్ గౌడ్, నాగరాణి, జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి జిల్లా మహిళా మండల్ అధ్యక్షురాలు ముత్తబాయ్ గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య రక్త పరీక్షలు

( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక శిబిరం 5వ రోజున వెదుళ్ళ చెరువు గ్రామంలో కొనసాగింపబడుతున్నది. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ వారి సహకారంతో డాక్టర్ రాంబాబు, డాక్టర్ పాల్వాయి నిరీష, ఆధ్వర్యంలో వాలంటీర్లతో గ్రామస్థులకు కంటి పరీక్ష రక్త పరీక్షలు నిర్వహించబడినవి. అనంతరం సమావేశంలో సామాజిక స్పృహ గురించి కార్తికేయ వివరించారు సాయంత్రం నిర్వహించిన సామాజిక సర్వేలో వాలంటీర్లు ప్రతి ఇంటికి తిరిగి వివరాలు




సేకరించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ, నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరరావు, చంద్రమౌళి, పరుశురాం, చామకూర




ఉపేందర్ , చిలకమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఏళ్లుగా స్మశానవాటిక రోడ్డు సమస్య - సుబ్లేడు మాల సంఘం ఆవేదన

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామం మాలవాడ ప్రజలు నాలుగు దశాబ్దాలుగా స్మశానవాటికకు వెళ్లే రహదారి లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వాడలో ఎవరైనా మరణిస్తే మృతదేహాలను తరలించేందుకు గ్రామస్తులు పడరాని కష్టాలు పడాల్సి వస్తోందని మాల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామ పెద్దలు చెబుతున్నట్లు ఎన్నోసార్లు అధికారుల ముందు మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికల సమయంలో వచ్చే ప్రతి నాయకుడు “చేస్తాం చూస్తాం” అంటూ వాగ్దానాలు చేసినప్పటికీ ఎన్నికల అనంతరం ఎవరూ పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించిన వారు, వర్షాకాలంలో మట్టి రోడ్డు పూర్తిగా జారిపడడంతో మృతదేహాలను మోసుకెళ్లడం మరింత కష్టసాధ్యమవుతోందని వాపోతున్నారు. ప్రజలకు కనీస సౌకర్యం కూడా లభించడం లేదని మండిపడిన గ్రామస్తులు, ఇప్పటికైనా అధికార పార్టీ చొరవతో సీసీ రోడ్ నిర్మాణం చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. స్మశానవాటిక రహదారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు వేడుకుంటున్నారు.